విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 16 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | ఆదివారం | 22 | సెప్టెంబర్ | 2024 | పేజీలు : 12 | వెల : 2/-

ఢిల్లీ కొత్త సీఎంగా ఆతిశీ ప్రమాణస్వీకారం

పిన్న వయస్కురాలిగా రికార్డ్

న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ : ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా ఆమ్ ఆద్మీ పార్టీ నేత ఆతిశీ ప్రమాణ స్వీకారం చేశారు. శనివారం రాజ్ నివాస్‌లో లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఆమెతో ప్రమాణం చేయించారు. ప్రస్తుతం ఆతిశీ ఆర్థిక, విద్య, పీడబ్ల్యూడీ, రెవెన్యూ సహా పలు శాఖలకు మంత్రిగా వ్యవహరిస్తున్నారు. ఆమెతో

మిగతా 2లో..

ఎయిర్ ఫోర్స్ తదుపరి చీఫ్‌గా ఎయిర్ మార్షల్

అమర్ ప్రీత్ సింగ్

న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ : త్రివిధ దళాల్లో ఒకటైన వాయుసేనకు తదుపరి అధిపతిగా ఎయిర్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ నియమితులయ్యారు. ప్రస్తుతం ఆయన వాయుసేనకు వైస్ చీఫ్‌గా కొనసాగుతున్నారు. వాయుసేన కు అధిపతిగా విధులు నిర్వహిస్తున్న మార్షల్ వివేక్ రామ్ చౌదరి పదవీ కాలం త్వరలో ముగియనుంది. ఈ నేపథ్యంలోనే అమర్ ప్రీత్ సింగ్

మిగతా 2లో..

తిరుమల లడ్డూ

వైసీపీ పాపాలు, ప్రజలకు శాపాలు

తిరుమల, విశ్వంవాయిస్ న్యూస్ : తిరుమల శ్రీవారి లడ్డూల తయారీ కోసం కల్తీ నెయ్యి ఉపయోగించడానికి అనుమతి ఇచ్చి వాళ్లు ఎవరైనా సరే వాళ్ల మీద చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. తిరుమల శ్రీవారి లడ్డూల తయారీ కోసం కల్తీ నెయ్యి ఉపయోగించి ఆ సమయంలో అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఇంతకాలం తప్పించుకున్న వాళ్లు చట్టం నుంచి తప్పించుకున్నా

మిగతా 2లో..

తిరుమల లడ్డూల పవిత్రత పునరుద్ధరణ

ఇక టీటీడీకి నందిని నెయ్యి

తిరుపతి: తిరుమల శ్రీవారి లడ్డూ పవిత్రతను పునరుద్ధరించామంటూ తిరుమల తిరుపతి దేవస్థానం తాజాగా వెల్లడించింది. లడ్డూ అపవిత్రంపై వస్తున్న అనుమానాలను నివృత్తి చేస్తూ ఎక్స్ వేదికగా టీటీడీ స్పందించింది. శ్రీవారి లడ్డూ ప్రసాదాల పవిత్రత పునరుద్ధరించామంటూ ఆ పోస్టులో పేర్కొంది. అంతేగాక, గతంలో ఉపయోగించిన నెయ్యి, ప్రస్తుతం వినియోగించిన నెయ్యి వివరాలను వెల్లడించింది. నెయ్యి కల్తీని నిర్ధారించిన

మిగతా 2లో..

ఏడుకొండలవాడా

క్షమించు

11 రోజులపాటు పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష

అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ : కలియుగదైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి లడ్డూ ప్రసాదం కల్తీపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇప్పటికే పలుమార్లు తీవ్రంగా స్పందించారు. ఎంతో మనోవేదనకు గురయ్యారు. ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరిపి కల్తీకి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అంతేగాక, ఇలాంటివి పునరావృతం కాకుండా సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటు చేసే దిశగా ప్రయత్నాలు సాగాలని ఆకాంక్షించారు. ఈ నేపథ్యంలోనే పవన్ కళ్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. 11 రోజులపాటు ప్రాయశ్చిత్త దీక్ష చేయనున్నట్లు వెల్లడించారు. అమృతతుల్యంగా... పరమ పవిత్రంగా భావించే తిరుమల లడ్డు ప్రసాదం- గత పాలకులు వికృత పోకడల

మిగతా 2లో..

విశాఖ స్టీల్ ప్లాంట్ పై కేంద్రం

తాజా నిర్ణయం..!!

విశాఖపట్నం, విశ్వంవాయిస్ న్యూస్

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ వ్యవహారంలో ఆసక్తి కర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కొద్ది రోజులుగా ప్లాంట్ లో చోటు చేసుకుంటున్న పరిణామాల పైన కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం ప్రయివేటీకరణ అడ్డుకుంటామని హామీ ఇచ్చారు. ఇదే సమయంలో కేంద్రం స్టీల్ ప్లాంట్ కు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. మరో రూ 2,500 కోట్లు విశాఖపట్నం స్టీల్ ప్లాంటుకు మరో రూ.2,500 కోట్లు ఇస్తామని కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఇప్పటికే రూ.500 కోట్లు మంజూరు చేసింది. తొలుత విడుదల చేసిన నిధులను కేవలం చట్టబద్ధమైన చెల్లింపులకే వినియోగించాలని షరతు పెట్టింది. ఆ నిధుల వినియోగం బాధ్యత స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ)కు అప్పగించింది. తాజాగా ప్రకటించిన రూ.2,500 కోట్ల వినియోగంలోనూ ఎస్‌బీఐ కీలకంగా వ్యవహరించాలని సూచించింది. ఈ నిధులు ఈ నెల

మిగతా 2లో..

నాపై విజిలెన్స్ విచారణ రద్దు చెయ్యండి

టీటీడీ మాజీ చైర్మన్, వైసీపీ నాయకుడు వైవీ. సుబ్బారెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు

అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ : తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయంలో ఎంతో పవిత్రంగా తయారు చేస్తున్న శ్రీవారి లడ్డూల తయారి కోసం జంతువుల కొవ్వు, పంది కొవ్వు, చేప నూనె వంటివి వాడారని ఆరోపణలు రావడంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయి. ఈ విషయంపై రెండు రోజులుగా దేశవ్యాప్తంగా కోట్లాది మంది శ్రీవారి భక్తులు మండిపడుతున్నారు. ఇదే సమయంలో తనపై జరుగుతున్న విజిలెన్స్, ఎన్ ఫోర్స్ మెంట్ విచారణలో రద్దు చేయాలని కోరుతూ టీటీడీ మాజీ చైర్మన్, వైసీపీ నాయకుడు వైవీ. సుబ్బారెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. టీటీడీకి ప్రత్యేక విజిలెన్స్ విభాగం ఉందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విజిలెన్స్ విభాగానికి తనపై దర్యాప్తు చేసే అధికారం లేదని, తనపై జరుగుతున్న విచారణ రద్దు చేస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని మాజీ సీఎం వైయస్ జగన్ చిన్నాన్న, టీటీడీ మాజీ చైర్మన్ వైవీ. సుబ్బారెడ్డి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. జగన్ ప్రభుత్వంలో వైవీ సుబ్బారెడ్డి రెండుసార్లు టీటీడీ చైర్మన్ గా పని చేశారు. ఆ సమయంలో మీరు తీసుకున్న నిర్ణయాలు సరైనవే అనే విషయంలో మీరు వివరణ ఇవ్వాలని విజిలెన్స్, ఎన్ ఫోర్స్ మెంట్ ఎస్పీ తనను కోరారని వైవీ సుబ్బారెడ్డి హైకోర్టుకు చెప్పారు. తనపై వచ్చిన ఆరోపణలు ఏమిటి, తనపై ఎందుకు విచారణ చేస్తున్నారనే విషయంపై సంబంధిత పైల్స్ ఇవ్వాలని

మిగతా 2లో..

జగన్ బహిరంగ

చర్చకు సిద్ధమా ?

హోం మంత్రి సవాల్

అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ : తిరుమల శ్రీవారి లడ్డు తయారీలోకల్తీ నెయ్యి విషయంపై శ్రీ వెంకటేశ్వరస్వామి సీఎం చంద్రబాబు నాయుడుతో మాట్లాడించారని, తిరుమల శ్రీవారిని కూడా వైసీపీ నాయకులు రాజకీయాల్లోకి లాగడం దుర్మార్గమని ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి అనిత మండిపడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడిన హోం మంత్రి అనిత జగన్ పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. వైసీపీ ఐదు సంవత్సరాల పాలనలో అన్ని వ్యవస్థల లాగే తిరుమల లడ్డును కూడా జగన్ కల్తీ చేశారని హోం మంత్రి అనిత ఆరోపించారు. తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామితో పెట్టుకున్నందుకే వైసీపీకి 11 సీట్లు వచ్చాయని హోం మంత్రి అనిత వ్యంగంగా అన్నారు. చేసిన అపరాధానికి ప్రశ్చాతప పడకుండా వైసీపీ నాయకులు బుకాయిస్తున్నారని, చంద్రబాబు ప్రభుత్వం పైన ఎదురుదాడి దిగటానికి ప్రయత్నిస్తున్నారని హోం మంత్రి అనిత ఆరోపించారు. జగన్ ఇలాగే ప్రవర్తిస్తే పులివెందులలో ఎమ్మెల్యేగా కూడా గెలవలేడని, అదే పులివెందుల ప్రజల జగన్ ను ఓడిస్తారని హోం మంత్రి అనిత వ్యంగంగా అన్నారు. తిరుమల లడ్డుల నెయ్యి కల్తీపై దమ్ముంటే చర్చకు రావాలని ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి అనిత వైసీపీ

మిగతా 2లో..

రాజానగరం పోలీస్ స్టేషన్‌ను ఎస్పి ఆకస్మికంగా తనిఖీ

రాజానగరం, విశ్వం వాయిస్ న్యూస్: శనివారం ఉదయం తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్ రాజానగరం పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ కు విచ్చేసిన ఎస్పీకి, రాజానగరం

మిగతా 2లో..

ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలు శుభ్రంగా ఉండాలి

రాయవరం విశ్వం వాయిస్ న్యూస్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ఆరోగ్య సమాజం లక్ష్యం నెరవేరుతుందని సోమేశ్వరం గ్రామ సర్పంచి ఆరిఫ్ పేర్కొన్నారు.స్వచ్ఛతా హీ సేవ 2024 కార్యక్రమంలో భాగంగా

మిగతా 2లో..

(మొదటిపేజీ తర్వాయి)

ఢిల్లీ కాత్త సీఎంగా ఆతిశీ ప్రమాణస్వీకారం

పాటు మరో ఐదుగురు మంత్రులుగా ప్రమాణం చేశారు. లిక్కర్ కేసులో ఆరోపణలు ఎదుర్కొని, జైలుకు వెళ్లి ఇటీవలే విడుదలై వచ్చిన ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సీఎం పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈక్రమంలో ఆప్ ఎమ్మెల్యేలు ఆతిశీని సీఎంగా ఎన్నుకున్నారు. దీంతో దేశ చరిత్రలో ముఖ్యమంత్రి పదవిని అధిష్ఠించిన 17వ మహిళగా ఆతిశీ నిలిచారు. తల్లడిల్లిపోయా: తిరుమల లడ్డూ కల్తీపై మోహన్ బాబు, చంద్రబాబుకు సూచన అత్యంత పిన్న వయసులోనే ఢిల్లీ ముఖ్యమంత్రిగా చేపట్టనున్న మహిళగా కూడా ఆతిశీ నిలిచారు. ఆతిశీతోపాటు తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన ముకేశ్ అహ్లావత్, గోపాల్ రాయ్, ఇమ్రాన్ హుస్సేన్, కైలాశ్ గహ్లోట్, సౌరభ్ భరద్వాజ్ కేబినెట్ మంత్రులుగా ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి ముందు వీరంతా అరవింద్ కేజ్రీవాల్‌ను కలిశారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కేజ్రీవాల్ హాజరయ్యారు. కాగా, ఢిల్లీకి 15 ఏళ్ల పాటు వరుసగా షీలా దీక్షిత్ ముఖ్యమంత్రిగా సేవలందించారు. 1998 నుంచి 2013 వరకు మూడు పర్యాయాల పాటు ముఖ్యమంత్రిగా వ్యవహరించారు. ఆ తర్వాత కాంగ్రెస్‌ను అధికారానికి దూరం చేసి ఆప్ గద్దెనెక్కింది. జాతీయ రాజకీయాల్లోకి రాక ముందు 1998లో సుష్మా స్వరాజ్ కేవలం 52 రోజుల పాటు సేవలందించారు. షీలాదీక్షిత్ సీఎంగా బాధ్యతలు చేపట్టే నాటికి ఆమె వయసు 60 ఏళ్లు. సుష్మాస్వరాజ్ 46 ఏళ్లకే సీఎంగా బాధ్యతలు స్వీకరించారు. ఆతిశీ మాత్రం 43 ఏళ్లకే సీఎంగా బాధ్యతలు చేపట్టారు. అతి తక్కువ వయసులోనే ఈ పగ్గాలు అందుకున్నారు. అదే సమయంలో ప్రస్తుతం దేశంలో పశ్చిమ బెంగాల్ మినహా ఏ రాష్ట్రంలోనూ మహిళా సీఎంలు లేరు. దీంతో మమతా బెనర్జీ తర్వాత రెండో మహిళా సీఎంగా ఆతిశీ వ్యవహరిస్తున్నారు. కాగా, ఆతిశీ 1981 జూన్ 8న జన్మించారు. ఆమె పేరు మధ్యలో మార్లేనా అనే పేరు చేర్చడం వెనుక ఓ ఆసక్తికర అంశం ఉంది. ఆమె తల్లిదండ్రులు విజయ్ సింగ్, త్రిప్త వాహి ప్రొఫెసర్లు. వారు కార్ల్ మార్క్స్, లెనిన్ పేర్లలోని కొన్ని భాగాలను కలిపి మార్లేనా అనే పేరును చేర్చారు. 2018 ఎన్నికల ముందు నుంచీ ఆతిశీ తన ఇంటి పేరును వాడటం మానేశారు. ఢిల్లీలో పుట్టి పెరిగిన ఆతిశీ మార్లేనా సింగ్ ఉన్నత విద్యావంతుల కుటుంబానికి చెందినవారు. 2013లో రాజకీయాల్లోకి ప్రవేశించిన ఆమె.. అంచెలంచెలుగా ఎదిగారు. మనిష్ సిసోడియావిద్యాశాఖ మంత్రిగా ఉన్న సమయంలో ఆయనకు ప్రధాన సలహాదారుగా వ్యవహరించి, ఢిల్లీ ప్రభుత్వ పాఠశాలల స్థితిగతులు మార్చడంలో సఫలీకృతురాలయ్యారు. ఆమ్ ఆద్మీ పార్టీలో ఫైర్ బ్రాండ్ గా ఎదిగారు. ఢిల్లీ లిక్కర్ కేసులో కేజ్రీవాల్ అరెస్టుకు వ్యతిరేకంగా నిరసనలు, ర్యాలీలు చేపట్టారు. ఢిల్లీ నీటి సంక్షోభం, స్వాతి మాలీవాల్ దాడి కేసుల్లోనూ తన గళాన్ని బలంగా వినిపించారు. ఢిల్లీ కేబినెట్ లో ఏకైక మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. తాజాగా, ముఖ్యమంత్రి పదవి చేపట్టి దశాబ్ద కాలంలోనే తిరుగులేని నేతగా నిరూపించుకున్నారు.

అమర్ ప్రీత్ సింగ్

సెప్టెంబర్ 30న వాయుసేన దళ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ మేరకు శనివారం రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటన విడుదల చేసింది. 1964 అక్టోబర్ 27న జన్మించిన ఎయిర్ మార్షల్ ఏపీ సింగ్.. నేషనల్ డిఫెన్స్ అకాడమీ, డిఫెన్స్ సర్వీసెస్ స్టాఫ్ కాలేజ్ నేషనల్ డిఫెన్స్ కాలేజీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. 1984 డిసెంబర్ నెలలో భారత వైమానిక దళంలో ప్రవేశించారు ఏపీ సింగ్. దాదాపు నాలుగు దశాబ్దాల కెరీర్‌లో కమాండ్ సిబ్బంది, బోధనా, విదేశీ నియామకాలతో సహా అనేక కీలక పదవులను చేపట్టారు. అత్యంత అనుభవజ్ఞుడైన ఫ్లైయర్ గా, ప్రయోగాత్మక టెస్ట్ పైలట్‌గా గుర్తింపు పొందారు. అంతేగాక, ఎయిర్ మార్షల్ యుద్ధ స్క్వాడ్రన్, ఫ్రంట్ లైన్ ఎయిర్ బేస్ కు నాయకత్వం వహించారు. నేషనల్ ఫ్లైట్ టెస్ట్ సెంటర్‌లో ప్రాజెక్టు డైరెక్టర్ (ఫ్లైట్ టెస్ట్)గా పనిచేశారు. మాస్కోలో మిగ్-29 అప్ గ్రేడ్ ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ బృందానికి నాయకత్వం వహించారు. స్వదేశీ యుద్ధ విమానం తేజస్ పరీక్షలను ఏపీ సింగ్ పర్యవేక్షించారు. సౌత్ వెస్ట్రన్ ఎయిర్ కమాండ్‌లో ఎయిర్ డిఫెన్స్ కమాండర్‌గా, ఈస్టర్న్ ఎయిర్ కమాండ్‌లో సీనియర్ స్టాఫ్ ఆఫీసర్‌గా కీలక విధులు నిర్వహించారు. ఈ నేపథ్యంలోనే అత్యంత అనుభవమున్న ఆయనే తదుపరి ఎయిర్ ఫోర్స్ చీఫ్‌గా నియమితులయ్యారు.

తిరుమల లడ్డూ

శ్రీ వెంకటేశ్వర స్వామి నుంచి మాత్రం తప్పించుకోలేని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. జగన్ ను అరెస్టు చెయ్యండి, రంగంలోకి దిగిన జనసేన, ఏం జరిగిందంటే ? గత వైసీపీ ప్రభుత్వంలో పాలు, నీళ్లు, నెయ్యి, మద్యం, బియ్యం ఇలా ఏది చూసుకున్నా మొత్తం కల్తీ చేశారని, చివరికి కమిషన్ల కోసం ఆశపడి శ్రీవారి లడ్డులు తయారు చేయడానికి కల్తీ నెయ్యి సరఫరా చేసేందుకు అనుమతించారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆరోపించారు. గత వైసీపీ పాలన మొత్తం కల్తీ మయం అయ్యిందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆరోపించారు. దోచుకున్నంత దోచుకున్న వైసీపీ నాయకులు అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత ఇప్పుడు వేదాంతం మాట్లాడుతున్నారని మంత్రి రవికుమార్ మండిపడ్డారు. చేసిన తప్పుల నుంచి తప్పించుకోవడానికి వైసీపీ నాయకులు డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండిపడ్డారు. రివర్స్ టెండరింగ్ అంటూ జగన్ ఐదు సంవత్సరాలు ఆంధ్రప్రదేశ్ ను సర్వనాశనం చేశారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆరోపించారు. రివర్స్ టెండరింగ్ పేరుతో పోలవరం ప్రాజెక్టును దెబ్బతీశారని మంత్రి రవికుమార్ ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ లో పీపీఏలను రద్దు చేసిన వైసీపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ కు పెట్టుబడులు రాకుండా చేశారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆరోపించారు. హైకోర్టుకు పరుగు తీసిన జగన్ బాబాయ్, నాపై విజిలెన్స్ విచారణ రద్దు చెయ్యండి ఆంధ్రప్రదేశ్ ను దోచుకున్న వైసీపీ చివరికి ఆ దేవదేవుడు కొలువు తీరిన తిరుమలకు కల్తీ నెయ్యి సరఫరా చేయడానికి కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆరోపించారు. శుక్రవారం తిరుమల లడ్డూల కల్తీ నెయ్యి విషయంపై సుమారు ఒకటిన్నర గంట మీడియాతో మాట్లాడిన మాజీ సీఎం జగన్ గుజరాత్ లోని ఎన్ డీడీబీ ఇచ్చిన నివేదికపై ఎందుకు సమాధానం చెప్పలేకపోయారని మంత్రి గొట్టిపాటి రవి రవికుమార్ వైసీపీ నాయకులను నిలదీశారు. చేసిన తప్పులు కప్పిపుచ్చుకోవడానికి జగన్ తో పాటు ఆయన శిష్య బృందం కూడా ఇప్పుడు చంద్రబాబు కూటమి ప్రభుత్వంపై ఎదురుదాడి చేయడానికి ప్రయత్నిస్తున్నారని, ప్రజలు శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులు అన్ని విషయాలను గమనిస్తున్నారని మంత్రి రవి కుమార్ అన్నారు. శ్రీవారి లడ్డూల తయారీ కోసం కల్తీ నెయ్యి సరఫరా చేసి తాత్కాలికంగా తప్పించుకున్నా వాళ్లు ఆ దేవుడి శిక్ష నుండి మాత్రం తప్పించుకోలేరని, ఆ రోజులు దగ్గరలోనే వస్తాయని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. జగన్ ప్రభుత్వంలో వైసీపీ నాయుకులు చేసిన పాపాలు ఇప్పటికి ప్రజలను వెంటాడుతున్నాయని మంత్రి రవికుమార్ ఆరోపించారు.

తిరుమల లడ్డూల పవిత్రత పునరుద్ధరణ

ల్యాబ్ రిపోర్టును పోస్టు చేసింది. అదేవిధంగా నందిని డెయిరీ నెయ్యి ల్యాబ్ రిపోర్టును కూడా పక్కనే పోస్టు చేసింది. లడ్డూ నాణ్యతపై భక్తుల్లో ఉన్న అపోహలు తొలగించేందుకు ప్రయత్నించింది. నాణ్యమైన నందిని నెయ్యి వాడకంతో మళ్లీ తిరుమల లడ్డూ పవిత్రత చేకూరిందని తెలిపింది. భక్తులకు తిరిగి నిజమైన నేతి లడ్డూల అనుభూతి లభిస్తోంది. కాగా, లడ్డు కల్తీ వివాదానికి ముందు తిరుపతి లడ్డూకు 20 ఏళ్లుగా స్వచ్ఛమైన నందిని నెయ్యి వాడేవారు. కానీ, 2023లో గత పాలకులు ధరల సమస్యను కారణంగా చూపుతూ నందిని నెయ్యి సరఫరాను నిలిపివేశారు. తాజా వివాదంతో తిరుమలకు స్వచ్ఛమైన నందిని నెయ్యిని మాత్రమే వాడాలని ఏపీలోని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. తిరుపతి లడ్డూ తయారీలో కర్ణాటకకు చెందిన స్వచ్ఛమైన నందిని నెయ్యి గత 20 ఏళ్లుగా వినియోగిస్తున్నారు. అయితే 2022-23లో ధర ఎక్కువగా ఉందనే కారణంతో తిరుపతికి నందిని నెయ్యి సరఫరా నిలిపివేశారు. టీటీడీకి 2013-14 నుంచి 2021-22 వరకు 5 వేల టన్నుల నెయ్యిని కేఎంఎఫ్ సరఫరా చేసింది. 2022-23లో కేఎంఎఫ్ నెయ్యిని సరఫరా చేయలేదు. అధిక ధర ఉందనే కారణంగా చూపుతూ గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం నందిని నెయ్యి టెండర్?ని తిరస్కరించింది. దీంతో కల్తీ నెయ్యి వాడకం వెలుగులోకి వచ్చింది. అయితే, తాజాగా, 2024-25 సంవత్సరంలో తిరుమల తిరుపతి దేవస్థానానికి 350 మెట్రిక్ టన్నుల నందిని నెయ్యిని సరఫరా చేయాలని ఆర్డర్ ఇచ్చారు. కిలో నందిని నెయ్యిని 478 రూపాయల చొప్పున టీటీడీ.. నుంచి నందిని నెయ్యిని కొనుగోలు చేస్తుంది. దీంతో ఇప్పుడు మళ్లీ తిరుమల లడ్డూకి నందిని నెయ్యి సువాసనలు జతకానున్నాయి. ఇప్పటికే టీటీడీకీ నందిని నెయ్యి చేరుకుంది. ఇకపై తిరుమల లడ్డూల తయారీకి నాణ్యమైన నందిని నెయ్యినే వినియోగించనున్నారు.

ఏడుకొండలవాడా క్షమించు

ఫలితంగా అపవిత్రమైంది. జంతు అవశేషాలతో మాలిన్యమైంది. విశృంఖల మనస్కులే ఇటువంటి పాపానికి ఒడిగట్టగలరు. ఈ పాపాన్ని ఆదిలోనే పసిగట్టలేకపోవడం హైందవ జాతికే కళంకం. లడ్డు ప్రసాదంలో జంతు అవశేషాలు ఉన్నాయని తెలిసిన క్షణం నా మనసు వికలమైంది. అపరాధ భావానికి గురైందని పవన్ కళ్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. తిరుమల లడ్డూ, వైసీపీ పాపాలు, ప్రజలకు శాపాలు, వెంటాడి వెంటాడి ? ప్రజా క్షేమాన్ని కాంక్షించి పోరాటంలో ఉన్న నాకు ఇటువంటి క్లేశం ఆదిలోనే నా దృష్టికి రాకపోవడం బాధించింది. కలియుగ దైవమైన బాలాజీకి జరిగిన ఈ ఘోర అపచారానికి సనాతన ధర్మాన్ని నమ్మే ప్రతి ఒక్కరూ ప్రాయశ్చిత్తం చేసుకోవలసిందే. అందులో భాగంగా నేను ప్రాయశ్చిత్త దీక్ష చేయాలని సంకల్పించాను అని పవన్ కళ్యాణ్ తెలిపారు. 22 సెప్టెంబర్ 2024 ఆదివారం ఉదయం గుంటూరు జిల్లా నంబూరులోని శ్రీ దశావతార వేంకటేశ్వర స్వామి ఆలయంలో దీక్ష చేపడతాను. 11 రోజులపాటు దీక్ష కొనసాగించి అనంతరం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుంటాను. 'దేవదేవా... నీ పట్ల గత పాలకులు చేసిన పాపాలను ప్రక్షాళన చేసే శక్తిని ఇవ్వమ'ని వేడుకుంటాను అని పవన్ వెల్లడించారు. భగవంతుడిపై విశ్వాసం, పాప భీతి లేనివారే ఇటువంటి అకృత్యాలకు ఒడిగడతారు. నా బాధేమిటంటే- తిరుమల తిరుపతి దేవస్థానం అనే వ్యవస్థలో భాగమైన బోర్డు సభ్యులు, ఉద్యోగులు సైతం అక్కడి తప్పిదాలను కనిపెట్టలేకపోవడం, కనిపెట్టినా నోరు మెదపకపోవడం. నాటి రాక్షస పాలకులకు భయపడి మిన్నకుండిపోయారా? అని అనిపిస్తోందన్నారు పవన్. తిరుమల లడ్డూల పవిత్రత పునరుద్ధరణ: ఇక టీటీడీకి నందిని నెయ్యి వైకుంఠ ధామంగా భావించే తిరుమల పవిత్రతకు, వేదాచారాలకు, ధార్మిక విధులకు కళంకం తెచ్చే విధంగా పెడపోకడలకు పాల్పడిన గత పాలకుల తీరు హిందూ ధర్మాన్ని పాటించే ప్రతి ఒక్కరినీ బాధించింది. ఇక లడ్డు ప్రసాదం తయారీలో జంతు అవశేషాలు ఉన్న నెయ్యిని వినియోగించారనే విషయం తీవ్ర క్షోభకు గురి చేసింది. ధర్మాన్ని పునరుద్ధరించుకొనే దిశగా అడుగులు వేసే తరుణం ఆసన్నమైంది. ధర్మో రక్షతి రక్షితః అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

చర్చకు సిద్ధమా ?

నాయకులకు, జగన్ కు సవాల్ విసిరారు. జగన్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కటి కల్తీ చేశారని, చివరికి కోట్లాదిమంది శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులు ఎంతో పవిత్రంగా భావించే తిరుమల లడ్డూల తయారీ కోసం కూడా కల్తీ నెయ్యినే ఉపయోగించారని, ఇలాంటి వారిని తన జీవితంలో ఎక్కడా చూడలేదని హెూం మంత్రి అనిత ఆరోపించారు. మా వంద రోజుల పాలనపై జగన్ విమర్శలు చెయ్యడం విడ్డూరంగా ఉందని హెూం మంత్రి అనిత అన్నారు. తిరుమల లడ్డు కల్తీ నెయ్యి విషయంలో మీరు తప్పు చెయ్యకపోతే బహిరంగ చర్చకు రావాలని జగన్ కు హెూం మంత్రి అనిత సవాలు విసిరారు. ఇప్పటికైనా చేసిన తప్పులు సరిదిద్దుకోవడానికి ప్రయత్నించాలని, అంతేకానీ కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తే శ్రీ వెంకటేశ్వర స్వామి కూడా మిమ్మల్ని క్షమించరని హెూం మంత్రి అనిత అన్నారు. మంత్రిగా పనిచేసిన ఆర్ కే రోజా తిరుమల వీఐపీ దర్శనం టికెట్లు అమ్మ పోలేదా ? అని హెూం మంత్రి అనిత వైసీపీ నాయకుల్ని ప్రశ్నించారు. తిరుమలలో జరిగిన అవినీతి, అక్రమాపై విచారణ జరిపించి తప్పు చేసిన వారు ఎవరైనా సరే చట్టపరంగా వారి మీద చర్యలు తీసుకుంటామని, ఎవ్వరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆంధ్రప్రదేశ్ హెూం మంత్రి అనిత వైసీపీ నాయకులు హెచ్చరించారు. కోట్లాదిమంది శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతీసిన వైసీపీ నాయకులను ఆ వెంకటేశ్వర స్వామి శిక్షిస్తాడని, ఆ రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెూం మంత్రి అనిత అన్నారు.

తాజా నిర్ణయం..!!

23వ తేదీ నాటికి అందుబాటులో ఉంటాయని భరోసా ఇచ్చింది. ఫర్నేసుల్లో ఉత్పత్తి స్టీల్‌ప్లాంటులో మూడు బ్లాస్ట్ ఫర్నేసులు ఉండగా ముడి పదార్థాల కొరత కారణంగా రెండింటిని మూసేసి, ప్రస్తుతం ఒక్క దాంట్లోనే ఉత్పత్తి చేస్తున్నారు. ఇప్పుడు నిధులు అందుబాటులోకి వస్తున్నందున రెండు బ్లాస్ట్ ఫర్నేసులను పూర్తిస్థాయిలో నడపాలని ఉక్కు మంత్రిత్వ శాఖ ఆదేశించింది. అందుకు అవసరమైన ముడి పదార్థాలు సరఫరా చేస్తామని హామీ ఇచ్చింది. అన్ని విభాగాల్లోనూ నిర్వహణ (మెయింటెనెన్స్) పనులు చేపట్టి అక్టోబరు చివరి నాటికి పూర్తిచేసి, నవంబరు నుంచి పూర్తిస్థాయి ఉత్పత్తి చేయాలని కోరింది. తర్జన భర్జన స్టీల్ ప్లాంటులో మూడు బ్లాస్ట్ ఫర్నేసులకు రెండింటినే నడపాలని నిర్ణయించినందున అధికంగా ఉన్న ఉద్యోగులను ఇతర కేంద్ర ప్రభుత్వ సంస్థలకు డిప్యుటేషన్‌పై పంపాలని నిర్ణయించింది. ఆ మేరకు జీతాల భారం తగ్గించుకోవాలని ప్రణాళిక సిద్ధం చేసింది. ఇందులో భాగంగా ఎన్ఎండీసీకి చెందిన నగర్‌నార్ ప్లాంటుకు డిప్యుటేషన్‌పై వెళ్లడానికి ఆసక్తి ఉన్నవారు ముందుకు రావాలని ఎగ్జిక్యూటివ్ స్థాయి అధికారులను మరోసారి పిలుపునిచ్చింది. దీనిపై తర్జన భర్జనలు జరుగుతున్నాయి.

నాపై విజిలెన్స్ విచారణ రద్దు చెయ్యండి

తాను విజిలెన్స్, ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులకు మనవి చేశానని టీటీడీ మాజీ చైర్మన్ వైవీ. సుబ్బారెడ్డి హైకోర్టుకు తెలిపారు. అయితే తనపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి తనకు ఎలాంటి ఫైల్స్ ఇవ్వలేదని, తాను వివరణ ఇవ్వకుండానే తనపై విచారణ పూర్తి చేశారని, తనపై జరుగుతున్న విచారణ రద్దు చేస్తూ ఆదేశాలు ఇవ్వాలని టీటీడీ మాజీ చైర్మన్, వైసీపీ నాయకుడు వైవీ. సుబ్బారెడ్డి హైకోర్టుకు మనవి చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి, టీటీడీ ఈవో, ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్, విజిలెన్స్ ఎస్పీలను ప్రతివాదులుగా పేర్కొన్నారు. ఈ పిటిషన్ పై హైకోర్టు సోమవారం విచారణ జరపనుంది. తిరుమల లడ్డూల తయారి కోసం గొడ్డు కొవ్వు, పంది కొవ్వు, చాప నూనె తదితర పదార్థాలు ఉపయోగించారని ఆరోపణలు రావడంతో దేశవ్యాప్తంగా కలకలం రేపింది..ఇలాంటి సమయంలో టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడం హాట్ టాపిక్ అయింది. తప్పు చెయ్యకపోతే టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి హైకోర్టుకు ఎందుకు వెళ్లారని, విచారణ రద్దు చెయ్యాలని ఎందుకు పిటిషన్ వేశారని కొందరు టీడీపీ నాయకులు ప్రశ్నిస్తున్నారు. రెండుసార్లు టీటీడీ చైర్మన్ గా పనిచేసిన వైవీ. సుబ్బారెడ్డి తన అధికారాన్ని అడ్డం పెట్టుకుని టీటీడీ నిధులు దుర్వినియోగం చేశారని, తనకు కావలసిన వారికి కాంట్రాక్టర్లు అప్పగించారని, నిబంధనలకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకున్నారని, టీటీడీ సొమ్మును లూటీ చేశారని తిరుపతికి చెందిన టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు గత కొంతకాలంగా ఆరోపణలు చేస్తున్న విషయం తెలిసిందే.

చిన్న నోట్ల రద్దుపై కేంద్రానికి కాంగ్రెస్ ఎంపీ లేఖ..!

న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ : దేశవ్యాప్తంగా గతంలో పెద్ద నోట్ల ఆకస్మిక రద్దు ఎంత వివాదాస్పదమైంతో తెలిసిందే. దాని ప్రభావంతో చిన్న వ్యాపారాలు దెబ్బతిన్నాయని ఇప్పటికీ విపక్షాలు ఆరోపిస్తూనే ఉంటాయి. అయితే పెద్ద నోట్ల రద్దు తర్వాత కేంద్రం డిజిటల్ లావాదేవీల్ని ప్రోత్సహించడానికి యూపీఐ విధానాన్ని గట్టిగా అమలు చేసింది. దీంతో దేశంలో యూపీఐ లావాదేవీలు ప్రతీ ఏటా పెరుగుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో చిన్న నోట్లను రద్దు చేస్తూ కేంద్రం పరోక్ష నిర్ణయం తీసుకుందన్న చర్చ జరుగుతోంది. ముఖ్యంగా గ్రామీణ భారతదేశంలో కీలకమైన చిన్న నోట్లు (రూ.10, రూ.20, రూ.50 నోట్లు)ను కేంద్రం అనధికారికంగా రద్దు చేసిందన్న ప్రచారం జరుగుతోంది. దీనికి కారణం ఇప్పుడు గ్రామాల్లో ఈ చిన్న నోట్లు ఎక్కడా కనిపించకపోవడమే. డిజిటల్ లావాదేవీల ప్రోత్సాహంలో భాగంగా ఇలా చిన్న నోట్లను ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అందుబాటులో లేకుండా చేయడంపై విపక్ష కాంగ్రెస్ మండిపడుతోంది. ఇదే అంశంపై కాంగ్రెస్ ఎంపీ మాణిక్కం టాగూర్ ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ కు లేఖ రాశారు. ఇందులో గ్రామీణ ప్రాంతాల్లో చిన్న నోట్లు అందుబాటులో లేకుండా చేయడాన్ని మాణిక్కం టాగూర్ సూటిగా ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో వెంటనే జోక్యం చేసుకోవాలని ఆర్థికమంత్రి నిర్మలను ఆయన కోరారు. ఆర్బీఐ చిన్న నోట్ల ముద్రణ నిలిపేసిందంటూ వస్తున్న వార్తలపైనా చర్యలు తీసుకుని తగు ఆదేశాలు ఇవ్వాలని ఆయన ఆర్థికమంత్రిని కోరారు. ఆర్బీఐ నిర్ణయాలతో అట్టడుగు వర్గాలు ఇబ్బందులు పడుతున్నాయని, కాబట్టి తక్షణం ఇందులో జోక్యం చేసుకోవాలని తెలిపారు.

రాజానగరం పోలీస్ స్టేషన్‌ను ఎస్పి ఆకస్మికంగా తనిఖీ

ఇన్స్పెక్టర్ ప్రసన్న వీరయ్య గౌడ్ మరియు సబ్ ఇన్స్పెక్టర్లు ఘన స్వాగతం పలికారు. ఈ తనిఖీలలో భాగంగా పోలీస్ స్టేషన్ చుట్టుపక్కల పరిసరాలను, రిసెప్షన్ కౌంటర్ మరియు స్టేషన్లో గల వివిధ రికార్డులను పరిశీలించి, నమోదైన కేసులపై ఆరా తీసినారు.అనంతరం కేసులకు సంబంధించి పలు సూచనలు, సలహాలు పాటించాలని వారు కోరారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ లో పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, శాంతి భద్రతలకు భంగం కలగకుండా ప్రతి ఒక్కరూ విధులు నిర్వర్తించాలని, అలాగే మద్యం, గంజాయి, నాటుసారా అక్రమ రవాణను నియంత్రించాలని సూచించారు. ఎన్ఫోర్స్మెంట్ వర్క్ ని పెంచాలని అన్నారు. ఎస్పీ సిబ్బందితో ముఖాముఖి మాట్లాడుతూ... సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినారు. ఈ తనిఖీలలో ఇన్స్పెక్టర్ (ఎస్.బి) ఏ. శ్రీనివాసరావు,రాజానగరం సబ్ ఇన్స్పెక్టర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలు శుభ్రంగా ఉండాలి

శనివారం మండలంలోని సోమేశ్వరం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి పి వెంకటరత్నం ఆధ్వర్యంలో సర్పంచి ఆరిఫ్ అధ్యక్షతన ఎస్ డబ్ల్యూ పిసి కేంద్రం వద్ద మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు పాల్గొని గ్రామంలోని పలుచోట్ల మొక్కలు నాటారు.ఈ సందర్భంగా సర్పంచి ఆరిఫ్ మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ పట్ల బాధ్యత వహించాలని పేర్కొన్నారు.ప్రతీ ఒక్కరూ ఆరోగ్యం కోసం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.స్వచ్ఛంధ సేవా సంస్థలు,ప్రజలు అందరు భాగస్వాములై గ్రామం అభివృద్ధికి సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి ఆరిఫ్,గ్రామపంచాయతీ కార్యదర్శి పి వెంకటరత్నం, సచివాలయం కార్యదర్శి ఎం వెంకటలక్ష్మి, పంచాయతీ సిబ్బంది,సచివాలయ సిబ్బంది,పారిశుద్ధ పాల్గొన్నారు.

గొర్రిపూడి గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం... మనందరి ప్రభుత్వం

కరప, విశ్వంవాయిస్ న్యూస్ : ఇది మంచి ప్రభుత్వం అనే పేరుతో 100 రోజుల పరిపాలనను ప్రత్యక్షంగా ప్రజలకు వివరించే కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన "ప్రజా వేదిక" కార్యక్రమంలో ఎమ్మెల్యే పంతం నానాజీ పాల్గొన్నారు. కరప మండలం గొర్రిపూడి గ్రామంలో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం అనే పేరుతో 100 రోజుల పరిపాలనలో రాష్ట్ర కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి ప్రత్యక్షంగా ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించే కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన "ప్రజా వేదిక" కార్యక్రమంలో కాకినాడ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు పంతం నానాజీ ముఖ్య అతిథిగా పాల్గొని 100 రోజుల పరిపాలనలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి, కూటమి రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పని చేస్తుందని ప్రజలకు వివరించారు మరియు నియోజకవర్గంలో కూటమి నాయకుల సహకారంతో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలు వింటూ వాటిని పరిష్కరిస్తూ నియోజకవర్గాన్ని సస్యశ్యామలంగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని హర్షం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామంలో పర్యటించి "ఇది మంచి ప్రభుత్వం" పోస్టర్ లను ఇంటింటికీ తిరిగి అతికించి 100 రోజుల పరిపాలనను గ్రామస్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సంభందిత ప్రభుత్వ అధికారులు, జనసేన, టీడీపీ మరియు బీజేపీ పార్టీల ముఖ్య నాయకులు, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు టీడీపీ రూరల్ నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, కో ఆర్డినేటర్ పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి దంపతులు, కో కోఆర్డినేటర్ కటకంశెట్టి బాబీ , వాసిరెడ్డి యేసు దాసు , నూరుకూర్తి వేంకటేశ్వర రావు పెంకె శ్రీనివాస్ బాబా , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి చీపురుపల్లి

జయేంద్రబాబు,మాజీ తెలుగుదేశం పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు ఎటుకూరి నాగమణి, జనసేన పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు ముమ్మిడి పుష్పలత, జనసేన పార్టీ నాయకులు, భోగిరెడ్డి గంగాధర్ , కరప మండల అధ్యక్షులు బండారు మురళీ , భోగిరెడ్డి కొండబాబు ,టీడీపీ సీనియర్ నాయకులు గండి వెంకటేశ్వరరావు,ముద్రగడ రమేష్ యాళ్ళ పండు ,రెడ్డిపల్లి భాస్కర్, మెండు గోవిందు గ్రామ శాఖ అధ్యక్షులు పుణ్యమంతుల అన్నవరం , గండి యారిష్ కుమార్ , అనుకుల రాంబాబు,రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి నాయకులు, జనసేన, టీడీపీ మ

ఎడిటర్ వాయిస్

డెడికేటెడ్ కమిషన్' కావాలి!

రాజ్యాంగంలోని 340 ఆర్టికల్ ప్రధానమైనది. దేశంలోని సామాజికంగా వెనుకబడిన తరగతుల జీవన స్థితిగతుల వివరాలకు సాధికారికంగా సేకరించడానికి ఒక ప్రత్యేక కమిషన్‌ను నియమించాలని తెలియజేసే ఆర్టికల్ ఇది. 1951లో బాబాసాహెబ్ తొలి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా రాజీనామా చేసిన సందర్భంలో కూడా ఆయన 340 ఆర్టికల్ ప్రకారం ఒక ప్రత్యేక కమిషన్‌ను నియమింప చేయడంలో తాను సఫలీకృతం కానందుకు ఆవేదన వ్యక్తం చేశారు. తన రాజీనామాకు ఇది కూడా ఒక ప్రధాన కారణమని ఆయన పేర్కొన్నారు. 1953లో తొలిసారిగా 340 ఆర్టికల్ ద్వారా జాతీయస్థాయిలో కాకాసాహెబ్ కాలెల్కర్ కమిషన్‌ను భారతప్రభుత్వం నియమించింది. కమిషన్ 1955లో నివేదిక సమర్పించినప్పటికీ, చైర్మన్‌తో సహా ఒక సభ్యుడు నివేదిక అమలుకు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. అప్పటి ప్రభుత్వం ఈ కమిషన్ సిఫారసులను అమలులోకి తేలేదు. తదనంతరం 25 సంవత్సరాల తరువాత మొరార్జీ దేశాయ్ ఆధ్వర్యంలోని జనతాపార్టీ ప్రభుత్వం 1979లో రెండవ జాతీయ బీసీ కమిషన్‌ను శ్రీ బిందేశ్వరి ప్రసాద్ మండల్ సారథ్యంలో వేశారు. ఆ కమిషన్ 1980లో అప్పటి రాష్ట్రపతి జ్ఞానిజెల్‌సింగ్‌కు నివేదికను సమర్పించింది. మండల్ కమిషన్ సిఫారసులు పదేళ్లు బుట్టదాఖలయ్యాయి. 1990లో వి.పి.సింగ్ కేంద్ర సర్వీసులలో 27శాతం ఓబీసీలకు అమలులోకి తెచ్చారు. మండల్‌కమండల్ ఉద్యమాలు ఉవ్వెత్తున ఎగిసిపడ్డాయి.

కులం పేరిట, మతం పేరిట దేశమంతా రెండుగా చీలిపోయింది. ఎట్టకేలకు 1992లో గౌరవ సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు మేరకు 27శాతం రిజర్వేషన్‌లు అమలులోకి వచ్చాయి. ఇందుకు సంబంధించిన ఇంద్రాసాహ్నీ కేసు దీనినే మండల్ కమిషన్ కేసు అంటారు.

ఈ కేసులోనే రాజ్యాంగ ధర్మాసనం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పలు నిర్దిష్టమైన సూచనలను చేసింది.

ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

స్వర్ణాంధ్ర రాంబాబు చేసే సేవా కార్యక్రమాలే దాతలకు స్ఫూర్తి..

- రాంబాబు బహుముఖ సేవలు నిరుపమానం
- సమాజానికి అంకితం కావడానికి స్వచ్ఛంద పదవీ విరమణ
- రాంబాబు స్వచ్ఛంద పదవీ విరమణ సభలో వక్తలు

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: జీవిత బీమా సంస్థ ఉద్యోగిగానే కాకుండా, జర్నలిస్టుగా,స్వర్ణాంధ్ర స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకునిగా,లయన్స్ క్లబ్ వంటి సేవా సంస్థలో వివిధ బాధ్యతలతో డాక్టర్ గుబ్బల రాంబాబు సమాజానికి అందించిన బహుముఖ సేవలు నిరుపమానమైనవని పలువురు వక్తలు పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర రాంబాబు జీవిత బీమా సంస్థ నుండి స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకున్న సందర్భంగా స్థానిక మోడల్ కాలనీలోని భారతీయ జీవిత బీమా ఉద్యోగుల సంఘం కార్యాల యంలో శనివారం నిర్వహించిన సంఘం జనరల్ బాడీ సమావే శంలో ఉద్యోగ సంఘం తరపున ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జీవిత బీమా సంస్థ రాజమండ్రి డివిజన్ సీనియర్ డివిజనల్ మేనేజర్ కె సంధ్యారాణి,విశ్రాంత సేల్స్ మేనేజర్ శేషయ్య, కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ ఎస్ వెంకటేశ్వరరావు, ఎల్ఐసి ఉద్యోగులు సంఘం జోనల్ ప్రెసిడెంట్ పి సతీష్, జోనల్ సెక్రటరీ రవీంద్రనాథ్, ఐసియు ప్రధాన కార్యదర్శి కోదండరామ్,నగర ప్రముఖులు తుమ్మిడి అరుణ్ కుమార్, బామ్‌సెప్ మాజీ జాతీయ అధ్యక్షులు నయనాల కృష్ణారావులు పాల్గొని మాట్లాడారు. రాంబాబు జీవిత బీమా సంస్థ ఉద్యోగిగా అంకితభావంతో 33 ఏళ్ళపాటు సేవలు అందించారన్నారు. సమాజం పట్ల బాధ్యత గల వ్యక్తిగా చిన్నతనం నుండి సేవారంగం వైపు నడుస్తూ తమకు స్ఫూర్తిగా నిలిచారన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా మూడు దశాబ్దాలకు పైగా సేవలు అందిస్తున్నారన్నారు. స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమం ద్వారా దాదాపు రెండు దశాబ్దాలుగా వందలాది మంది వృద్ధుల ఆకలితీర్చే బృహత్తర కార్యక్రమం నిర్వహిస్తూ సమాజంలో స్ఫూర్తివంతమైన వ్యక్తిగా అందరికి ఆదర్శంగా నిలిచారన్నారు. రాంబాబు ఎన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ ఎన్నడూ కూడా ఎవరిని విరాళాలు అడిగిన దాఖలాలు లేవని, ఆయన చూసే సేవా కార్యక్రమాలే దాతలకు స్ఫూర్తినిస్తూ వారంతా ఆ కార్యాక్రమాల్లో భాగస్వామ్యం అయ్యేలా చేస్తుందన్నారు. రాంబాబుకు ఇంకా సర్వీసు ఉన్నప్పటికీ సేవా రంగంలో పూర్తిగా అంకితం కావాలన్న ఉద్దేశంతో స్వచ్ఛంద పదవీ విరమణ చేయడం అభినందనీ యమన్నారు. అందుకు కుటుంబం కూడా సహకరించడం అనేది అభినందించదగ్గ విషయమన్నారు. నయనాల కృష్ణారావు మాట్లాడుతూ సమాజం పట్ల అంకిత భావంతో సేవలు అందించే గుబ్బల రాంబాబు వంటి వ్యక్తులు రాజకీయ రంగం వైపునకు వస్తే సమాజంలోని ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. రాంబాబు లాంటి వారు రాజకీయాల్లో ఉంటే విలువలతో కూడిన రాజకీయాలను చూడగలుగు తామన్నారు. స్వర్ణాంధ్ర రాంబాబు స్పందిస్తూ తన 33 ఏళ్ళ ఉద్యోగ బాధ్యతల్లో ఎవరు వచ్చినా సాధ్యమైనంత సహాయం చేసి పంపించాను తప్ప

ఎవరినీ బాధపెట్టిన దాఖలాలు లేవన్నారు. స్వచ్ఛంద పదవీ విరమణ కార్యక్రమాన్ని ఉత్సవంగా భావించలేదని, అందుచేతనే మిత్రులకు, ఆత్మీయులకు కేవలం మెసేజ్ పెట్టాను తప్ప, వ్యక్తిగతంగా ఎవరినీ ఆహ్వానించలేదన్నారు. తనకు దక్కిన గౌరవం స్వర్ణాంధ్ర సంస్థ వలనేనని, సమాజం కోసం పనిచేసిన వ్యక్తిని సమాజం గుర్తిస్తుందనేందుకు తన జీవితమే ఉదాహరణ అని అన్నారు. స్వచ్ఛంద పదవి విరమణ చేస్తున్న తనకు అండగా నిలుస్తున్న తన సతీమని బేబి, ఇతర కుటుంబ సభ్యులకు, తనకు అన్ని విధాల అండదండలు అందిస్తున్న మిత్రులు, ఎల్ఐసి ఉద్యోగ సంఘం నాయకులు, ఉద్యోగులు, వివిధ సంస్థల ప్రతినిధులకు రాంబాబు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాంబాబు, బేబి దంపతులను సన్మానపత్రం, గజమాల, జ్ఞాపిక, బొకేలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్టీసి ఉద్యోగి మస్తాన్, లయన్స్ మాజీ గవర్నర్ గ్రంధి వెంకటేశ్వరరావు, ఎల్ఐసి ఉద్యోగ సంఘం నాయకులు, ఉద్యోగులు సమ్మతం గన్నెయ్య,సాయిబాబా, సుధాకర్, భరణి తాతేశ్వర్, ఉభయగోదావరి జిల్లాలలోని ఎల్ఐసి శాఖలకు చెందిన ఉద్యోగులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఇది మంచి ప్రభుత్వం

గురజాల, విశ్వం వాయిస్ న్యూస్: అధి కారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే 100కు పైగా సంక్షేమ పథకాలను అమలు చేసిన 'మంచి ప్రభుత్వం' ఇది అని గురజాల మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు పాతూరి రామకృష్ణ అన్నారు. గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గురజాల పట్టణంలో శుక్రవారం 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం వందరోజుల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి తిరిగి

ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పాతూరి రామకృష్ణ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా వృద్ధాప్య పింఛన్లను ఒకేసారి 1000 రూపాయలు పెంచి నెలకు నాలుగు వేల రూపాయలు అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. ఇచ్చిన హామీలను దిగ్విజయంగా ప్రాధాన్యతా క్రమంలో నెరవేరుస్తూ సుపరిపాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వం పట్ల ప్రజలు సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. దీపావళి పర్వదినం నుండి పేదలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల హామీని కూడా అమలు చేస్తున్నట్లు ప్రజలకు వివరించారు. అనంతరం ప్రతిఇంటికి 'ఇది మంచి ప్రభుత్వం' స్టిక్కర్లను అంటించి, రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మాలపాటి రత్నాకర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ శ్రీనివాసాచారి, సచివాలయ సిబ్బంది, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సంక్షోభంలోనూ లబ్ధిదారులకు సంక్షేమం

ఎమ్మెల్యే కొండబాబు, కమీషనర్ భావన

కాకినాడ సిట, విశ్వం వాయిస్ న్యూస్ రాష్ట్రం ఎంత ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ వస్తుందని అందుకు ఈ వంద రోజుల్లో అమలు చేసిన కార్యక్రమాలే నిదర్శనమని కాకినాడ సిటీ ఎమ్మెల్యే కొండబాబు మరియు కాకినాడ నగర పాలక సంస్థ కమీషనర్ భావన పేర్కొన్నారు. శనివారం స్థానిక 21,22, 23,24,25,26 డివిజన్లకు సంబంధించి జగన్నాధపురం గాటి సెంటర్ నందు 100 రోజులు పాలనపై ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ సంక్షోభంలోనూ సంక్షేమం అందించి, అభివృద్ధికి రెక్కలు తొడిగి, మొదటి 100 రోజుల్లోనే ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల చేత అనిపించుకుంటోంది కూటమి ప్రభుత్వం అని, పింఛన్లు ఒకేసారి రూ.1000 పెంచి రూ.4 వేలు ఇవ్వడం ఒకటైతే, మొదటి నెల ఒక్కొక్కరికీ రూ.7000 లు చొప్పున ఒకేరోజు 65.18 లక్షల మందికి ఇంటింటికీ వెళ్లి రూ.4,408 కోట్లు పంపిణీ చేయడం దేశంలోనే ఒక తిరుగులేని సంక్షేమ చరిత్ర అని, పేదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 5 రూపాయలతోనే ఆకలి తీర్చే 175 అన్న క్యాంటీన్లను పునః ప్రారంభించడం జరిగిందని, ప్రభుత్వం ఏర్పడి గడిచిన వంద రోజుల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు నెరవేర్చిన కార్యక్ర మాలను ప్రజల్లోకి తీసుకు వెళుతున్నామన్నారు. ఇటీవల విజయవాడ

నగరం వరదలలో ఆర్థిక నష్టాన్ని ఆపలేకపోయినా ప్రాణ నష్టం లేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 10 రోజుల పాటు బస్సులో ఉండి, నిద్రాహారాలు మాని, ప్రజలను ఓ తండ్రిలా కాపాడారని, రాబోయే దివాళి నాటికి ఇచ్చిన హామీలు మరొక పథకం అయిన ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ పథకాన్ని అమలు చేయనున్నామన్నారు. గత ప్రభుత్వం అన్యాయంగా అర్హులైన వారికి కూడా పెన్షన్ ఇవ్వలేదని, అటువంటి వారిని గుర్తించే వారి అర్హత మేరకు పెన్షన్లు అందించే కార్యక్రమాలు చేపడతామన్నారు. ప్రజలకు నిద్ర లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్యాక్ట్ ను రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రతనుని కలిపించడం జరుగుతుందిని, ప్రజా ప్రయోజనాలు కోరుతూ ప్రభుత్వం అందించే పథకాలు ప్రజలకు తెలియజేసే విధంగా 7 రోజులు పాటు నగరంలో ప్రజా వేదిక కార్యక్రమాలు నిర్వహి స్తామన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, సుంకర పావని తిరుమల కుమార్, అధికారులు ఎస్ ఈ,సత్యవాణి, డిప్యూటీ కమీషనర్ మనోహర్, హౌసింగ్ పీడీ సత్యనారాయణ, ఎమ్మార్వో జితేంద్ర, వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగ దుర్గారావు, హెల్త్ ఆఫీసర్ పృద్వి చరణ్, టీపీఆర్ ఓ శైలజ, డీసీపీ హరి దాసు, సెక్రటరీ యేసుబాబు, డివిజన్ ఇంచార్జు పాలిక నాని, మేడిశెట్టి చిన్ని, గెడ్డం పూర్ణ చంద్ర శేఖర్, కోపనాతి నాగ కుమారి, సంఘాని నాగూర్, కొక్కిలిగడ్డ గంగరాజు, పిర్ల లక్ష్మి ప్రసన్న, తెప్పల రామలింగ, పెదపూడి కుమార్, కామాడి దసరద, సంఘాని గంగాధర్, శివ, జగదాంబ, పద్మ, తదితరులు పాల్గున్నారు.

ప్రభుత్వం పాలనపై ప్రజలలో మంచి స్పందన లభిస్తుంది

- హామీలు అమలు చేస్తున్న మంచి ప్రభుత్వం మా ప్రభుత్వం
- రాష్ట్ర శెట్టిబలిజ సాధికార సమితి కన్వీనర్ కుడిపూడి సత్తిబాబు ఆధ్వర్యంలో 3వ వార్డులో మంచి ప్రభుత్వం కార్యక్రమం

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేస్తున్న ఎన్డీఏ కూటమి మంచి ప్రభుత్వం అని రాష్ట్ర శెట్టిబలిజ సాధికార సమితి కన్వీనర్ కుడిపూడి సత్తిబాబు అన్నారు. రాష్ట్ర సి.ఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు, రాజమహేంద్రవరం సిటి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపు మేరకు శనివారం 3వ వార్డు, రాజేంద్రనగర్ లో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు. వార్డులో సమస్యలు ప్రజల నుంచి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల పాంప్లెట్ ను వార్డ్ ప్రజలకు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన ఎలా ఉందంటూ ప్రజలను ప్రశ్నించారు. ప్రభుత్వం పాలనపై ప్రజలలో మంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా సత్తిబాబు మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీలు ప్రభుత్వం అమలు చేస్తూ రాష్ట్రంలో మంచి పాలన అందిస్తుందని అన్నారు. రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వార్డులలో టిడిపి నాయకులతో కలిసి వార్డులలో సమస్యలు పరిష్కరిస్తు వార్డులో టిడిపి నాయకులను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా 3వ వార్డు ప్రజల తరఫున ఎమ్మెల్యే వాసు కు కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో అందిస్తున్న పాలన ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తుందని అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు తప్ప అన్నీ తాకట్టు పెట్టి ప్రభుత్వం నిర్వహించిందని అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఒక్క రూపాయి అప్పు చేయకుండా సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేస్తుందని అన్నారు. చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని అన్నారు. 2029లో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజయవాడ వరదలలో 12 రోజులు విజయవాడ

కలెక్టరేట్ లో ఉండి వరద నీటిలోనే తిరుగుతూ ఎక్కడికక్కడ సమస్యలు పరిష్కరించారని అన్నారు. విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు వారం రోజుల్లోనే వరద సమ స్యను పరిష్కరించి ప్రజలకు సాధారణ జీవనం సాగించే విధంగా చర్యలు చేపట్టాలని కొనియాడారు. వరద బాధితులకు , రైతులకు నష్టపరిహారం చెల్లించేందుకు చర్యలు చేపట్టారని అన్నారు.

తిరుపతి లడ్డును అపవిత్రం చేసిన జగన్ :

హిందువులు అతి పవిత్రంగా భావించే తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు తయారీలో జగన్ నాసిరకం పదార్థాలు కలవడంతో అపవిత్రం అయిందని అన్నారు. హిందువుల మనోభావాలు దెబ్బతీసిన జగన్ను ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కోటా రమణ, కుడిపూడి వెంకటేష్, పితాని చిన్ని, పుచ్చ సురేష్, కోట పైడమ్మ , మహమ్మద్ ఉన్నిసా, ఖండవల్లి కృష్ణ, కొండపల్లి శ్రీదేవి, సాయి లక్ష్మి ,పెందుర్తి నాగమణి, కుడుపూడి సరోజినీ, సచివాలయం, అంగన్వాడి, మున్సిపల్ ఉద్యోగులు, ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

45 46 వార్డుల్లో మంచి ప్రభుత్వం

కార్యక్రమాలు పాల్గొన్న కుడిపూడి సత్తిబాబు:

స్థానిక 45, 46, 47, 48 వార్డులలో క్వారీ మార్కెట్ శివాలయం వద్ద శనివారం జరిగిన మంచి ప్రభుత్వం కార్యక్రమంలో రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, ఎమ్మెల్సీ అప్పారావు లతో కలసి రాష్ట్ర శేట్టిబలిజ సాధికారత సమితి కన్వీనర్ కుడిపుడి సత్తిబాబు పాల్గొన్నారు.

డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం పై పరిశీలన

జిల్లా కలెక్టర్ అర్ మహేష్ కుమార్

అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ అమలాపురం డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పథకం కింద పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు పోషక విలువలతో భోజ నం అందించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ప్రధానోపాధ్యా యులను ఆదేశించారు. శనివారం స్థానిక మండల పరిధిలోని బండారులంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన ఏర్పాట్లను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంప్రదాయాలు, విద్యార్థినీ విద్యార్థుల ఇష్టా ఇష్టాలు, అభీష్టాలు ఆహార అలవాట్ల ప్రకారం భోజనం ఏర్పాట్లకై ప్రభు త్వం సంకల్పించింద న్నారు.. పిల్లలందరూ ఇష్ట పడి భోజనం చేసేలా డొక్కా సీతమ్మ మధ్యా హ్న బడి భోజన ఏర్పాట్లు ఉండాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. పోషకాహార లోపాన్ని నివారించడానికి, బడికి వస్తున్న పిల్లల సంఖ్యను పెంచేందుకు, పిల్లలమ ధ్య సామాజిక బంధా లను మెరుగుపరిచేందు కు డొక్కా సీతమ్మ మ ధ్యాహ్న బడి భోజన పథకంలో పలు మా ర్పులు వచ్చాయన్నారు. విద్యా బోధనతో పాటు పాఠశాల నిర్వహణ, వేస్ట్ మేనేజ్మెంట్, శానిటేషన్ ఇంప్రూవ్మెంట్, వాటర్ సదుపాయం, హ్యాండ్ వాష్ ప్రక్రియ వంటి

అంశాలపై కూడా ఉపా ధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. మధ్యాహ్న బడి భోజనం ఏర్పాట్లను తొలుతగా ఆయన పరిశీలించారు సిలబస్ ఏ మేరకు పూర్తయింది ఆరా తీసి , లైబ్రరీ సదుపాయం గూర్చి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పాఠ శాలలో వివిధ విభాగాలను ఆయన పరిశీలన చేసి ఉపాధ్యాయులకు పలు సూచ నలు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం కమల కుమారి, ప్రధానో పాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

ఆదివారం/
సెప్టెంబర్/22/2024

04

www.viswam voice.com

పరిసరాల పరిశుభ్రత ప్రజా ఆరోగ్యం

పారిశుధ్య అవగాహనపై భారీ ర్యాలి

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

రామచంద్రపురం విశ్వంవాయిస్ న్యూస్ : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రజలందరి బాధ్యత అని పేర్కొన్నారు. శనివారం ఉదయం రామచంద్రపురం విఎస్ఎం కాలేజీ నుంచి రాజగోపాల్ సెంటర్ వరకు స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం మీద ప్రజలకు అవగాహన కల్పించేందుకు పాఠశాలలు కళాశాలల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలనే లక్ష్యంతో పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 1 వరకు 15 రోజులపాటు స్వచ్ఛతే సేవా కార్యక్రమాలు దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇళ్లలో ఉన్న వ్యర్థాలను బయట వేయడం వల్ల చెత్త పేరుకుపోయి పరిసరాలు అపరిశుభ్రంగా తయారయ్యి ప్రజలు రోగాల బారిన పడుతున్నారన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో అవగాహన కల్పించడానికి ర్యాలీలు మానవహారాలు నిర్వహించడం జరిగిందన్నారు. గత రెండు నెలల నుంచి జిల్లాలో విష జ్వరాలు డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులు ప్రబలి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీటంతటికీ కారణం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోకపోవడం వలన చెత్త పేరుకుపోయి దోమలు ఉత్పత్తి చెందడమేనన్నారు. ప్రజలు బహిరంగ మల విసర్జన బహిరంగ ప్రదేశాలలో ఉమ్మి వేయడం వంటివి చేయకూడదన్నారు. బహిరంగ మలవిసర్జన చేయకుండా కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమం ద్వారా ప్రజలందరికీ ఉచితంగా మరుగుదొడ్లు నిర్మించిందని గుర్తు చేశారు. జిల్లా నియోజకవర్గ ప్రజలందరూ పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించుకుని చెత్తను బయట వేయకుండా ప్రతిరోజు ఉదయం చెత్తను సేకరించే మున్సిపల్ సిబ్బందికి అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మున్సిపల్ అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గణపతి నవరాత్రి అన్న సమారాధనలో పాల్గొన్న

బత్తుల వెంకటలక్ష్మి

సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:

తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం ముగ్గళ్ళ గ్రామంలో అత్యంత వైభవంగా ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని రాజానగరం నియోజకవర్గం నా సేన కోసం నా వంతు కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి సందర్శించి స్వామివారిని దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించి అనంతరం అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, నిడిగట్ల గ్రామ నాయకులు, ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

అంగన్వాడి వర్కర్ వీర వేణికి

ఆర్థిక సాయం

వాళ్ళు కాలిన అంగన్వాడీ కి సాయం అందించిన అంగన్వాడీలు కార్మిక శాఖ మంత్రి సుభాష్

రామచంద్రపురం, విశ్వంవాయిస్ న్యూస్ కె గంగవరం మండలం సుందరపల్లి గ్రామంలో అంగన్వాడి వర్కర్ గా పనిచేస్తున్న వీర వేణి గ్యాస్ ఫైర్ లో అంటుకుని 40 శాతం వరకు ఒళ్ళు కాలి రామచంద్రపురం ఏరియా హాస్పిటల్ లో ఉన్న విషయం అందరికి తెలిసినదే మందులు కూడా కొనుక్కోలేని స్థితిలో ఉన్న ఆమెకు రామచంద్రపురం ప్రాజెక్టు అంగన్వాడీలు తోటి అంగన్వాడి వర్కర్ ఆపదను చూసి మానవతా దృక్పథంతో తమ వంతు సాయంగా 50 వేల రూపాయలు మరియు మన కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ 25 వేల రూపాయలు ఇవ్వగా మొత్తం 75 వేల రూపాయలు సిఐటియు మండల కన్వీనర్ మేడిశెట్టి దుర్గమ్మ చేతుల మీదగా వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ మహిళలు వంటలు చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని కాలం చెల్లిన గ్యాస్ పైప్ లను మార్చుకోవాలని అన్నారు. ఆమె త్వరగా కోలుకోవాలని అన్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడం జరిగింది. కుటుంబ సభ్యులు మంత్రి సుభాష్ కు అంగన్వాడీలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో అంగన్వాడి ప్రజాక్టు అధ్యక్ష రాలు వీర లక్ష్మి,నాయకులు సూర్యకుమారి,దుర్గ, జహీరా,భవాని,కనకదుర్గ, లలిత,మాణిక్యంబ, సంధ్య,లక్ష్మీరత్నం, సత్యవతి,లాలమ్మ, చంద్రకళ,భారతి,లక్ష్మి, మరియు వర్కర్స్ అండ్ హెల్పర్స్ పాల్గొన్నారు.

సముద్రతీర ఆక్వా సాగుపై

చర్యలు తీసుకుంటాం

మత్స్య శాఖ అభివృద్ధి అధికారి అశ్విని

అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ : అల్లవరం మండలం సముద్రతీర ప్రాంతం లొ ఎటువంటి అనుమతులు లేకుండా ఆక్వా సాగు చేస్తున్న చెరువుల పై చర్యలు తీసుకుంటామని మత్స్య శాఖ అభివృద్ధి అధికారి అశ్విని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనలు తుంగలోకి తొక్కి కోమరిగిపట్నం, ఓడలరేవు,గ్రామాల సముద్ర తీర ప్రాంతాలలో ఆక్వా సాగు చేయకూడదని సి ఆర్ జెడ్ ఫరిది లొ ఆక్వా సాగు చేయుచున్న రైతులకు, చెరువులు ముసివేతకు నోటీసు లు ఇస్తామని అప్పటికి ముయకపోతే ఉన్నత అధికారుల ద్రుష్టి కి తీసుకెళ్లి ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు చెరువుల ముసివేతకు చర్యలు తీసుకుంటామని అశ్విని అన్నారు. సి ఆర్ జెడ్ ఫరిది లొ విద్యుత్ ద్వారా చెరువులు సాగు చేస్తున్నారని, కరెంటు తొలిగించేందుకు ఎలక్ట్రికల్ అధికారులకు రైతుల జాభిత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. మంచి నీరు పేరు తో ఉప్పినీటి చెరువులు సాగు చేస్తున్న రైతులపై ఎటువంటి చర్యలు తీసుకుంటారని ప్రశ్నించగా చెరువుల అనుమతి ఎంత మంది రైతులు తీసుకుని ఉన్నారు అని, ఉప్పినీటి రొయ్యలు చెరువులు ఎంత మంది సాగు చేస్తున్నారని గుర్తించి ఉన్నత అధికారులకు నివేదిక ఇస్తామని మత్స్యశాఖ అభివృద్ధి అధికారి అశ్విని తెలిపారు.

మున్సిపల్ నిధులతో

సీసీ రోడ్డు

శంకుస్థాపన చేసిన మంత్రి సుభాష్

రామచంద్రపురంవిశ్వం వాయిస్ న్యూస్ :

రామచంద్రపురం నాలుగో వార్డులో 30 లక్షల 90 వేల రూపాయల మున్సిపల్ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు శనివారం ఉదయం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శంకుస్థాపన చేశారు. ఎన్డీఏ కూటమి పాలనలో రానున్న ఐదు సంవత్సరాలలో రామచంద్రపురం నియోజక వర్గాన్ని స్వర్ణ రామచంద్రపురం గా తీర్చిదిద్దామన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,మానవ వనరుల అభివృద్ధి,ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్గా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి,ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

112 వారం సాయిప్రియ

సేవా సమితి అన్నదానం

శంఖవరం, విశ్వంవాయిస్ న్యూస్ : కాకినాడ జిల్లా పిఠాపురం శాసనసభ నియోజకవర్గం కేంద్రం పిఠాపురంలోని పశువుల సంతలో రైతులకు, పశువుల బేరాల మధ్యవర్తులకు, వివిధ ఆస్పత్రుల్లోకి వచ్చి వెళ్లే రోగులకు, అలాగే బాటసారులకు నిర్వహించిన డొక్కా సీతమ్మ అన్నదానం కార్యక్రమం ఈ శనివారం కూడా విజయవంతంగా జరిగింది. పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని సాయిప్రియ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, సాయిప్రియ హోల్ సేల్ కిరాణా, జనరల్ స్టోర్స్ యజమాని, పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు జ్యోతుల శ్రీనివాసు తన సొంత సొమ్ములను వెచ్చించి ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ డొక్కా సీతమ్మ అన్నపానీయ సదుపాయ కేంద్రం పేరుతో 112 వారాలుగా ప్రతీ శనివారం పశువుల సంత సందర్భంగా మధ్యాహ్నం పూట అన్నదానాన్ని నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఈ శనివారం మధ్యాహ్నం కూడా 11- 3 గంటల మధ్య మొత్తం 650 మందికి అన్నదానం చేసారు. పైన భారీగా వర్షం కురుస్తున్నప్పటికీ టార్పాలిన్ టెంటుల క్రింద ఈ అన్నదానం నిర్విఘ్నంగా సాగింది. సమయానికి అన్నార్తుల క్షుద్బాధను తీర్చి సంతృప్తి పరచింది. దీంతో అన్నదానాన్ని స్వీకరించిన వారు తమ సంతోషాన్ని వ్యక్తం చేసారు. ఈ డొక్కా సీతమ్మ అన్నపానీయ సదుపాయ కేంద్రంలో ఆహార వడ్డనలో స్వచ్ఛందంగా సేవలను అందించిన పిఠాపురం నగర జనసేన నాయకులు అల్లం కిషోర్, పోట్నూరు గణేష్, అల్లం శ్రీను, దుర్గాడ గ్రామానికి చెందిన కోలా నాని, జ్యోతుల సీతరాంబాబు, జ్యోతుల నాని, విప్పర్తిశ్రీనులను జ్యోతుల శ్రీనివాసు ప్రత్యేకంగా అభినందించారు. ప్రజల ఆదరణ ఉన్నంత వరకూ ఈ ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ డొక్కా సీతమ్మ అన్న సదుపాయ కేంద్రం ప్రతీ శనివారం మధ్యాహ్నం పూట నిరవధికంగా కొనసాగుతూ ఉంటుందని, ఈ అన్న సదుపాయ కేంద్రం ఆశయానికి అనుగుణంగా అర్హులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాడు నియోజక వర్గం శంఖవరం మండలం కత్తిపూడిలోని సాయిప్రియ సేవా సమితి శనివారం సాయంత్రం ఒక ప్రకటనలో పిలుపు నిచ్చింది.

3నుంచి దేవీచౌక్‌లో శరన్నవరాత్రి

మహోత్సవాలు ప్రారంభం

శ్రీ దేవి మహోత్సవ సమితి కార్యవర్గం వెల్లడి, కార్యక్రమాల పోస్టర్ విడుదల

రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్: స్థానిక దేవీచౌక్ లో శ్రీ బాలా త్రిపుర సుందరీదేవి శరన్నవరాత్ర మహోత్సవాలు అక్టోబర్ 3నుంచి 13వ తేదీ వరకు 11రోజుల పాటు ఘనంగా నిర్వహించనున్నట్లు శ్రీ దేవి మహోత్సవ సమితి అధ్యక్షుడు బత్తుల రాజరాజేశ్వరరావు వెల్లడించారు. గత ఏడాది 90వ వార్షిక నవరాత్ర మహోత్సవాలు దిగ్విజయం గా జరగడానికి సహకరించిన ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, ప్రముఖులకు, భక్తజన సందోహానికి ఆయన కృతజ్ఞతలు తెల్పుతూ ఈ ఏడాది 91వ నవరాత్ర మహోత్సవాలు నిర్వహించడానికి చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఉపాధ్యక్షులు ముత్యాల కుమార రెడ్డి,గంధం భైరవస్వామి,ఆకుల వెంకటేశ్వరరావు, సెక్రటరీ అల్లక సత్యనారాయణ (సాంబ) కోశాధికారి బత్తుల ఈశ్వరరావు, సహాయ కార్యదర్శిలు పిల్లా వెంకటేశ్వరరావు, పిల్లి వెంకట రమేష్,ఆశపు దుర్గా మల్లికార్జునరావు (మల్లిబాబు),ఆకుల నాగ సత్యనారాయణ,యండమూరి భాస్కరరావు,కమిటీ సభ్యులతో కల్సి శనివారం ఉదయం స్థానిక దేవి కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఇందుకు సంబందించిన పోస్టర్ ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా రాజరాజేశ్వరరావు మాట్లాడుతూ 2వ తేదీ రాత్రి 9.09నిలకు దేవి విగ్రహ ప్రతిష్ట చేస్తామని, 3వ తేదీ ఉదయం 8.40నిలకు కలశ స్థాపన చేస్తామని తెలిపారు. ప్రతిరోజూ కుంకుమ పూజలు,ఉదయం సాయంత్రం మంగళవాయిద్యాల నడుమ అఖండ హారతి కార్యక్రమాలు ఉంటాయని వివరించారు. 6వ తేదీ ఆదివారం 108దంపతుల పూజ ఉంటుందని, పూజలో పాల్గొన్నవారికి మధ్యాహ్నం భోజన ప్రసాదం అందిస్తామని ఆయన చెప్పారు. 9వ తేదీన మూలా నక్షత్రం సందర్భంగా సరస్వతి పూజలు ఉంటాయని తెలిపారు. రోజుకొక అలంకారంతో అమ్మవారికి పూజలు, రాత్రివేళ నాటకాలు జరుగుతాయని ఆయన చెప్పారు. 3వ తేదీన శ్రీ స్వర్ణకవచ కనకదుర్గాదేవి అలంకరణ,రాత్రి 10గంటలకు శ్రీ కనక దుర్గా మహత్యం నాటకం. 4వ తేదీన శ్రీ గాయత్రీ దేవి అలంకారం, రాత్రి 10గంటలకు శ్రీ సత్యహరిశ్చంద్ర నాటకం. 5వ తేదీన శ్రీ అన్నపూర్ణదేవి అలంకారం,రాత్రి 10గంటలకు రాజానర్తకి నాటకం. 6వ తేదీన శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారం, రాత్రి 10గంటలకు భీమవరం వారిచే ఘంటసాల ఆర్కెస్ట్రా,7వ తేదీన శ్రీ బాలాత్రిపుర సుందరీదేవి అలంకారం, రాత్రి 10గంటలకుశ్రీ సత్యహరిశ్చంద్ర నాటకం. 8వ తేదీన శ్రీ లలిత త్రిపుర సుందరీ దేవి అలంకారం, మోహన్ ఆర్కెస్ట్రాచే సంగీత విభావరి. 9వ తేదీన శ్రీ సరస్వతి దేవి అలంకారం, రాత్రి 10గంటలకు మయసభ, సత్యహరిశ్చంద్ర (వారణాసి సీను నుంచి) నాటక రత్నాల ప్రదర్శనలు. 10వ తేదీన శ్రీ దుర్గాదేవి అలంకారం , రాత్రి 10గంటలకు భూకైలాస్ నాటకం. 11వ తేదీన మహిషాసురమర్దిని అలంకారం, రాత్రి 10గంటలకు బాలనాగమ్మ, శ్రీకృష్ణ తులాభారం గయోపాఖ్యానం నాటక రత్నాల ప్రదర్శన. 12వ తేదీన విజయదశమి నాడు రాజరాజేశ్వరి అలంకారం, రాత్రి 10గంటలకు శ్రీ రామాంజనేయ యుద్ధం నాటకం. 13వ తేదీన ఉద్వాసన, రాత్రి 10గంటలకు శ్రీ కురుక్షేత్రం నాటకం ఉంటాయని రాజరాజేశ్వరరావు వివరించారు. 20వ తేదీ ఆదివారం 12 గంటల నుంచి అన్నదానం ఉంటుందని, దీంతో ఈ ఏడాది ఉత్సవాలు పరిసమాప్త మవుతాయని తెలిపారు. ఈ ఉత్సవాలకు ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ప్రముఖులు, భక్తులు సహకరించి జయప్రదం చేయాలని ఆయన కోరారు.

ఆర్థిక సంక్షోభంలోనూ లబ్ధిదారులకు సంక్షేమం

- 100 రోజుల్లోనే హామీలను అమలు చేస్తున్నాం
- దేశంలోనే తిరుగులేని విధంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిది
- రాబోయే దీపావళి నుంచి ఉచిత సిలిండర్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టనున్నాం
- ఈ నెల 26 తేదీన మెగా జాబ్ మేళా
- ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ

అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్: రాష్ట్రం ఎంత ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ వస్తుందని అందుకు ఈ వంద రోజుల్లో అమలు చేసిన కార్యక్రమాలే నిదర్శనమని పి గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం అంబాజీ పేట మండలం నందంపూడి గ్రామపంచాయతీ పంచాయతీలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షోభంలోనూ సంక్షేమం అందించి, అభివృద్ధికి రెక్కలు తొడిగి, మొదటి 100 రోజుల్లోనే 'ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల చేత అనిపించుకుంటోంది కూటమి ప్రభుత్వం అన్నారు. పింఛన్లు ఒకేసారి రూ.1000 పెంచి రూ.4 వేలు ఇవ్వడం ఒకటైతే, మొదటి నెల ఒక్కొక్కరికీ రూ.7000లు చొప్పున ఒకేరోజు 65.18 లక్షల మందికి ఇంటింటికీ వెళ్లి రూ.4,408 కోట్లు పంపిణీ చేయడం దేశంలోనే ఒక తిరుగులేని సంక్షేమ చరిత్ర అని ఆయన పేర్కొన్నారు. రూ.1674.47 కోట్ల ధాన్యం కొనుగోలు బకాయిలను చెల్లించి అన్నదాతను ఆదుకున్నారు. స్థానిక సంస్థలకు నిధులను అందించి పంచాయతీలకు ప్రాణం పోశామన్నారు. ఉద్యోగస్తులకు ఒకటవ తేదీన జీతాలు అందిస్తున్నామన్నారు. పేదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 5 రూపాయలతోనే ఆకలి తీర్చే 175 అన్న క్యాంటీన్లను పునః ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడి గడిచిన వంద రోజుల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు నెరవేర్చిన కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళుతున్నామన్నారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు సుపరిపాలన అందించాలని దిశగా పనిచేస్తున్నాయన్నారు. అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర సహకారం చేస్తుందని ఆ దిశగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచన చేస్తున్నారని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ పేర్కొన్నారు. ఇటీవల విజయవాడ నగరం వరదలలో ఆర్థిక నష్టాన్ని ఆపలేక పోయినా ప్రాణ నష్టం లేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 10 రోజుల పాటు బస్సులో ఉండి, నిద్రాహారాలు మాని, ప్రజలను ఓ తండ్రిలా కాపాడారని ఆయన పేర్కొన్నారు. రాబోయే దివాళి నాటికి ఇచ్చిన హామీలు మరొక పథకం అయిన ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ పథకాన్ని అమలు చేయనున్నామన్నారు. గత ప్రభుత్వం అన్యాయంగా అర్హులైన వారికి కూడా పెన్షన్ ఇవ్వలేదని, అటువంటి వారిని గుర్తించే వారి అర్హత మేరకు పెన్షన్లు అందించే కార్యక్రమాలు చేపడతామన్నారు. అదేవిధంగా 50 సంవత్సరాలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు వారి అర్హత మేరకు పెన్షన్ అందించడం జరుగుతుందన్నారు.

ఈ 100 రోజుల్లో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజలు ప్రజల్లోకి తీసుకెళ్లడం జరుగు తుందన్నారు. ప్రజలకు నిద్ర లేకుండా చేసిన "ల్యాండ్ టైటిలింగ్యాక్ట్"ను రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రతను కల్పిస్తామన్నారు. నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ మెగా డీఎస్సీతో 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీని త్వరలో ప్రభుత్వం చేపడుతుందన్నారు. ఈనెల 26వ తారీఖున పి.గన్నవరం నియోజకవర్గంలో డిఆర్‌డిఏ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాన్ని నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ తెలిపారు. ప్రతి ఒక్క నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం పచుకోవాలని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు, అవసరాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఆ దిశగా సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పనిచేస్తున్నారని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణను నందంపూడి గ్రామస్తులు, గ్రామపంచాయతీ సిబ్బంది అధికారులు, ప్రజా ప్రతినిధులతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సరోవర్, ఈపిఆర్డిఓ మమత, ఎంపీటీసీ వడ్లమాని పద్మావతి, నందంపూడి గ్రామ ఉపసర్పంచ్ నేదునూరి మురళి, పితాని వీరస్వామి, డిఆర్‌డిఏ ఈడి శివశంకర ప్రసాద్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ నమన రాంబాబు, మహిపాల తాతాజీ, అరిగెల సూరిబాబు, జనసేన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యక్షులు సిరిగినీడి వెంకటేశ్వర రావు, రవణం రాము, పత్తి దత్తుడు, కొర్లపాటి గోపి, జనసేన మండల అధ్యక్షులు దొమ్మేటి సాయి కృష్ణ, గణపతి రాఘవులు, దాసరి వీర వెంకట సత్యనారాయణ, చిన్నం బాలవిజయరావు, ఎర్రంశెట్టి నాగేంద్ర, నాగబత్తుల వెంకట సుబ్బారావు, ఎంఈఓ మోకా ప్రకాష్, బొక్క కుమార్, జనసేన, తెదేపా, బిజెపి నాయకులు, నందంపూడి గ్రామ ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బళ్ల శ్రీకాంత్‌కు రాష్ట్ర ప్రభుత్వ భారతరత్న శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఉత్తమ జిల్లా స్థాయి సేవా పురస్కారం

కొత్తపేట, ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్: ప్రభుత్వ ఉత్తమ ఇంజనీర్ అవార్డు అందుకున్న శ్రీకాంత్ బొబ్బర్లంక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం బొబ్బర్లంక సచివాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ గా పని చేస్తున్న బళ్ల శ్రీకాంత్ రాష్ట్ర ప్రభుత్వ భారతరత్న శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఉత్తమ జిల్లా స్థాయి సేవా పురస్కారాన్ని అమలాపురం పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎండి అలీముల్లా చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌ను డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆనంద్ రాజు, అసిస్టెంట్ ఇంజనీర్ డి వీరభద్రరావు, మండల అభివృద్ధి అధికారి నాతి బుజ్జి, కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు తదితరులు అభినందించారు. అవార్డు తీసుకున్న సందర్భంగా ర్యాలి సందర్శకులకు ఉచిత అల్పాహారం ఏర్పాటు చేయడమైనది అని తెలియజేశారు.

అక్టోబర్ 2 ఖాదీ శారీ వాక్‌ను జయప్రదం చేయండి

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: స్వదేశీ వస్తువుల్ని ప్రోత్సహించడంలో భాగంగా, గాంధీజీ ఇచ్చిన పిలుపుతో ఖాదీ స్వదేశీ ఉద్యమం వెలుగు చూసిందని ఈ సందర్భంగా,ఆంధ్ర కేసరి యువజన సమితి ఆధ్వర్యంలో అక్టోబర్ రెండవ తేదీన జరిగే ఖాదీ శారి వాక్ అనే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సమన్వయకర్త జక్కంపూడి విజయలక్ష్మి పిలుపునిచ్చారు. శనివారం నాడు ఆమె కార్యాలయంలో దీనికి సంబంధించిన కరపత్రాన్ని ఆమె ఆవిష్కరించారు. వందలాదిమంది ఖాదీ చీరలు కట్టుకున్న మహిళలు స్వతంత్ర సమరయోధుల పార్కు నుంచి సరస్వతి ఘాట్లోని భారత్ మాత విగ్రహం వరకు ఈ శారీ వాక్ చేస్తారని తెలిపారు. రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురంధరేశ్వరి ,జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, ముఖ్య అతిథులుగా పలు మహిళా సంస్థల మహిళా క్లబ్బుల మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు దేశినిడి బలరామనాయుడు, కార్యదర్శి మాదిరా శ్రీనివాస్, మహిళా నాయకురాలు బర్ల సీతారత్నం తదితరులు పాల్గొన్నారు.

బండారులంకలో ఇది మన మంచి ప్రభుత్వం కార్యక్రమం

అమలాపురం రూరల్, విశ్వం వాయిస్: అమలాపురం రూరల్ మండలం బండారులంక గ్రామపంచాయతీ పరిధిలో ఇది మన మంచి ప్రభుత్వం లో భాగంగా బండారులంక గ్రామంలో సచివాలయం 3 పరిధిలో చిన్నచింద్రాపురం లో ఇంటింటికి వెళ్లి 100 రోజులు లో జరిగిన కార్యక్రమాలను వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెనుమాల సునీత ఏడుకొండలు తెలుగుదేశం గ్రామ అధ్యక్షులు పిచ్చుక శ్యామ్ చింతపట్ల గంగసత్యనారాయణ కొండా కుమారి బొక్క పార్థసారథి బొట్టు పండు కొండా రాజు, ఆశపు చిన్ని మాడా మాధవి బండి మణికంఠ కాసిన పనింద్ర తులా సతీష్ కొల్లు అంబేద్కర్ బండి సుబ్బారావు వాసా షణ్ముఖరావు గ్రామపెద్దలు నాయకులు సచివాలయం పంచాయతీ సిబ్బంది గుమస్తా సత్యనారాయణ రాజు ఏఎన్ఎం లు విఆర్వోలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

ప్రజల ఆకాంక్షలకు, అవసరాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుంది

- అర్హుల వద్దకే సంక్షేమ పథకాలు
- ప్రాధాన్యత క్రమంలో లబ్ధిదారులకు ప్రయోజనాలు
- ప్రభుత్వ ఏర్పడిన మొదటి 100 రోజుల్లోనే లబ్ధిదారులకు హామీల అమలు
- రాబోయే దీపావళి నుంచి ఉచిత సిలిండర్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టనున్నాం
- ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు మేరకు ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల ముందుకు వస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం స్థానిక 46, 47, 48, 49 సంబంధించి క్వారి రోడ్డు శివాలయం టెంపుల్ సమీపంలో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రాధాన్యత ఒక్కొక్కటి అమలు ఇందులో భాగంగా ఇప్పటికే పెన్షన్, అన్నా క్యాంటీన్లు, రైతు ధాన్యం బకాయిలు వంటి కార్యక్రమాలను అమలు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో అనేక ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వం ఏర్పడిన తొలి 100 రోజుల్లోనే 'ఇది మంచి ప్రభుత్వం!" అని ప్రజల చేత అనిపించుకుంటోందన్నారు. ఇచ్చిన హామీలను ప్రాధాన్యత క్రమంలో లబ్ధిదారులకు వాటి ప్రయోజనాలను అందజేస్తూ ధైర్యంగా నేడు వారి ఇంటి ముందుకే వెళుతున్నామని ఆయన అన్నారు. గత ప్రభుత్వం మాదిరి గా కాకుండా పింఛన్లు ఒకేసారి రూ.1000 పెంచి రూ.4 వేలు ఇవ్వడం ఒకటైతే, మొదటి నెల ఒక్కొక్కరికీ రూ.7000లు చొప్పున ఒకేరోజు 65.18 లక్షల మందికి ఇంటింటికీ వెళ్లి రూ.4,408 కోట్లు పంపిణీ చేయడం దేశ చరిత్రలోనే ఒక అధ్యాయమని ఆయన పేర్కొన్నారు. రైతులకు ధాన్యం కొనుగోలులో బకాయి పెట్టి వెళ్లిన గత ప్రభుత్వ బకాయిలను రూ.1674.47 కోట్ల చెల్లించి అన్నదాతను ఆదుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో మెగా డీఎస్సీ ద్వారా 25 వేల ఉద్యోగాలను భర్తీ చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో నిర్వీర్యం చేసిన గ్రామ పంచాయతీలకు నిధులను మంజూరు చేస్తూ పటిష్టపరుస్తున్నామన్నారు. గత ప్రభుత్వం కుంటి సాకులు చెబుతూ అన్యాయంగా అర్హులైన వారికి కూడా పెన్షన్ ఇవ్వలేదని, అటువంటి వారిని గుర్తించే వారి అర్హత మేరకు పెన్షన్లు అందించే కార్యక్రమాలు చేపడతామన్నారు. అదేవిధంగా 50 సంవత్సరాలు నిండిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల్లోని మహిళలకు వారి అర్హత మేరకు పెన్షన్ అందించడం జరుగుతుందన్నారు. పేదల కోసం రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 5 రూపాయలతోనే ఆకలి తీర్చే 175 అన్న క్యాంటీన్లను పునః ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడి గడిచిన వంద రోజుల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు నెరవేర్చిన కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళుతున్నామన్నారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు సుపరిపాలన అందించాలని దిశగా పనిచేస్తున్నాయన్నారు. గత ప్రభుత్వం ఒకవైపు ఆర్థిక సహాయం అందిస్తూ మరోవైపు దానికి రెండింతలు టాక్స్ ల రూపంలో వసూలు చేసే వారిని పేర్కొన్నారు. దీనివలన ప్రజల ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడేది అని తెలిపారు. ప్రభుత్వం చెత్త మీద పన్నును తీసివేసింది అన్నారు. భవన నిర్మాణ కార్మికులందరికీ మేలు జరగాలని ఉచిత ఇసుక విధానం ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. రాబోయే దివాళి నాటికి ఇచ్చిన హామీలు మరొక పథకం అయిన ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ పథకాన్ని అమలు చేయనున్నామన్నారు. ప్రజా ప్రయోజనాలు కోరుతూ ప్రభుత్వం అందించే పథకాలు ప్రజలకు తెలియజేసే విధంగా ఆరు రోజులు పాటు నగరంలో కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ప్రజల ఆకాంక్షలకు, అవసరాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఆ దిశగా సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పని చేస్తున్నారని శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, రాష్ట్ర శెట్టిబలిజ సాధికార సమితి కన్వీనర్ కుడిపూడి సత్తిబాబు, ఛాంబర్ మాజీ అధ్యక్షులు దొండపాటి సత్యంబాబు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, ఆర్యాపురం బ్యాంక్ చైర్మన్ చల్లా శంకరరావు, కూటమి నాయకులు రెడ్డి మణిశ్వరరావు, వై.శ్రీను,యెనుముల రంగబాబు స్థానిక నాయకులు, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ పి.ఎం. సత్యవేణి, ఎస్.ఈ.జి.సాంబశివరావు, నగరపాలక సంస్థ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీ స్త్రీల శ్రీమంతం కార్యక్రమంలో ఆశీర్వాదం అందించిన సత్యానందరావు

కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్: గర్భిణి పౌష్టికాహారం తీసుకుంటే బిడ్డకు ఆరోగ్యం పౌష్టికాహార మాసోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు గర్భిణి పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యవంతులైన బిడ్డలు పుడతారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.కొత్తపేట మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో జరిగిన పౌష్టికాహార మాసోత్సవాల కార్యక్రమానికి సత్యానందరావు, రెడ్డి అనంతకుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీలందరూ ప్రభుత్వం అందించే పౌష్టికాహారం తీసుకోవాలని పుట్టే బిడ్డలకు మేలు చేస్తుందని సూచించారు. ఎవరికి ఏ ఆరోగ్య సమస్యలు వచ్చినా ప్రభుత్వ గ్రామాల్లో ఉండే ఆరోగ్య కేంద్రాలలో గాని ప్రభుత్వ ఆసుపత్రులలో గాని చూపించుకోవాలని, వ్యాధులకు సంబంధించిన అన్ని పరీక్షలు చేసేందుకు వసతులు ఉన్నాయని అవసరమైన వారు తప్పని సరిగా చేయించుకోవాలని అన్నారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు నిర్వహించిన శ్రీమంతం కార్యక్రమంలో వారిని ఆశీర్వాదం అందించిన సత్యానందరావు ఇద్దరు చిన్నారులకు అన్నప్రాసనం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌ను సత్యానందరావు సందర్శించారు. ఈ కార్యక్రమంలో మార్గాన గంగాధర్, గునపాటి రమాదేవి, బూసి జయలక్ష్మి భాస్కరరావు, కంఠంశెట్టి శ్రీనివాస్,విళ్ల మారుతీ,ముత్యాల బాబ్జి, పాలూరి సత్యానందం, వాసంశెట్టి సత్యనారాయణ, పల్లి శాంతి,బూసి వెంకటరమణ మరియు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

వరద బాధితులకు మాజీ ఎంపిటిసి కొయ్యే పది వేల రూపాయలు చెక్కు అందజేత

కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్: మండలంలోని పశ్చిమ గోనగుడెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కొయ్యే సామ్యూల్ వరద బాధితుల సహాయార్థం పదివేల రూపాయలు చెక్కును అందజేశారు. శనివారం పశ్చిమ గోనగుడెం పుట్టారు కోనేరు వద్ద సర్పంచ్ రొంగల దేవిక శ్రీనివాస్ ఆధ్వర్యంలో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, తెదేపా రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరిలకు కొయ్యే 10వేల రూపాయల చెక్కును అందజేశారు. తాను ఎంపీటీసీగా ఉన్న సమయంలో ప్రభుత్వం గౌరవ వేతనంగా 750 రూపాయలు ఇచ్చేవారని, ఒక సంవత్సరం గౌరవ వేతనాన్ని తన వంతుగా వరద బాధితులకు పదివేల రూపాయల చెక్కును అందించానన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

హైస్కూల్ నుండి పాత బస్టాండ్ సెంటర్ వరకూ ర్యాలీ

కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్: స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా కొత్తపేట హైస్కూల్లో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మొక్కలు నాటారు.జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్‌తో పాటు మొక్కలు నాటిన అనంతరం విద్యార్థులతో కలసి హైస్కూల్ నుండి పాత బస్టాండ్ సెంటర్ వరకూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారంగా ఏర్పడి సత్యానందరావు స్వచ్ఛత హీ సేవా ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో బూసి జయలక్ష్మి భాస్కరరావు, కంఠంశెట్టి శ్రీనివాస్, పాలూరి సత్యానందరావు, వీళ్ళ మారుతీ, ధరణాల రామకృష్ణ, యల్లమెల్లి జగన్మోహన్, పల్లి శాంతి, సలాది చిన్ని, బీర ఈసాక్ మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ రేసులో కోనసీమ నేతలు



అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ : మార్చి నెలలో జరిగే పట్టబద్రుల ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ తరపున నిలబెట్టేందుకు కసరత్తు ప్రారంభించింది. అందులో భాగంగా అమలాపురం పట్టణానికి చెందిన దివంగత మాజీ మంత్రి మెట్ల సత్యనారాయణ తనయులు మెట్ల రమణబాబు, ఐ.పోలవరం మండలం గుత్తెన దీవికి చెందిన పేరాబత్తుల రాజశేఖర్, ఐ.పోలవరానికి చెందిన రాయపురెడ్డి రాజాలు పేర్లు పరిశీలనలో వున్నాయి. ఇప్పటికే ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు పట్టభద్రులు ఎన్నికల సమన్వయ కర్తలుగా ఉమ్మడి తూర్పుగోదావరికి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ గోపాల్‌రెడ్డి, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాకు ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిని నియమించారు. వీరు ఆయా ఆశావహులు అభ్యర్థనలను పరిశీలిస్తారు.

చివరికి తిరుపతి ప్రసాదాన్ని కూడా కల్తీ చేసే స్థాయికి దిగజారింది

- తిరుమలపై వైసీపీ మొదటి నుండి కుట్రలు చేసింది

కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్: ప్రపంచ ప్రసిద్ధిగాంచిన మహా మహిమాన్వితుడు తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రాసస్త్యాన్ని దెబ్బతీయడానికి అధికారంలో ఉన్న ఐదేళ్లు వైసిపి పెద్దలు పనిచేస్తూనే ఉన్నారని భక్తులు ఎప్పుడో గ్రహించారు. చివరకు స్వామివారి ప్రసాదాన్ని కూడా కల్తీ నెయ్యితో అపహాస్యం పాలు చేశారు లడ్డుపై చంద్రబాబు నాయుడు ప్రమాణం చేయాలని వైసిపి నాయకులు వై వి సుబ్బారెడ్డి డిమాండ్ చేయడం విడ్డూరంగా ఉంది భక్తుల మనో భావాలతో ఆడుకున్నది వైసీపీ నేతలు కాదా నాస్తికులు,ఇతర మతాల పట్ల అనురక్తి కలిగిన వారిని టీటీడీ చైర్మన్గా నియమించడం వాస్తవం కాదా నేషనల్ డైరీ డెవలప్మెంట్ బోర్డు (ఎన్డిడిబీ) ద్వారా నెయ్యి కల్తీ జరిగిందని నిరూపితమైన వైసీపీ నేతలు తమ తప్పులు కప్పి పుచ్చుకోవడానికి అవాస్తవాలు చెప్తున్నారు స్వామివారి ప్రసాదం పై అబద్దాలు చెప్పిన వారిని స్వామివారే శిక్షిస్తారు ఇది చరిత్ర చెబుతున్న సత్యం నేరస్తులు చట్టం నుండి, భగవంతుడు నుండి తప్పించుకోలేరు హిందువులు మనోభావాలు దెబ్బతీసే విధంగా జగన్ పరివారం పనిచేసిన విధానం భక్తులందరికీ ఎరుకే ఇకనైనా వైసీపీ నేతలు తమ బూటకపు మాటలు కట్టి లెంపలు వేసుకోవాలని కోరుతున్నాం అని ముత్యాల బాబ్జి, జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి. బూసి భాస్కరరావు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి, కుడుపూడి శ్రీనివాసరావు, విద్యా కమిటీ ఛైర్మన్. తదితరులు ఉన్నారు.

కూటమి ప్రభుత్వం వందరోజులు పూర్తయిన సందర్భంగా

సంక్షేమం, అభివృద్ధే కూటమి ప్రభుత్వం లక్ష్యం

కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్: సంక్షేమం, అభివృద్ధే తెలుగుదేశం, జనసేన,భాజపా కూటమి ప్రభుత్వం లక్ష్యమని కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు అన్నారు. కూటమి ప్రభుత్వం వందరోజులు పూర్తయిన సందర్భంగా కొత్తపేటలో ఏర్పాటు చేసిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం లో సత్యానందరావు,రెడ్డి అనంతకుమారి,జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ పాల్గొన్నారు.కూటమి ప్రభుత్వం వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను నాయకులు, అధికారులతో కలసి కట్ చేశారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ అవరోధాలను అవకాశాలుగా మార్చుకుని ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి వంద రోజుల పాలన దిగ్విజయంగా జరిగిందని అన్నారు. ఆర్థిక కష్టాలను అధిగమించి ఒకటవ తారీఖునే పెన్షన్, ఉద్యోగులను జీతాలు ఇచ్చేలా కూటమి ప్రభుత్వం కృషి చేసిందని తెలిపారు.వంద రోజుల్లోనే ప్రజల మనసులు గెలుచుకున్న కూటమి ప్రభుత్వం వచ్చే అయిదేళ్లలో రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమం పోటాపోటీగా చేస్తామని సత్యానందరావు అన్నారు.ముందుగా పంచాయితీ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించారు. అలాగే పంచాయితీ పారిశుధ్య కార్మికులను దుశ్శాసాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమం లో బూసి జయలక్ష్మి భాస్కరరావు,కంఠంశెట్టి శ్రీనివాస్, విళ్ల మారుతీ, పాలూరి సత్యానందం, ముత్యాల బాబ్జి,ధరణాల రామకృష్ణ, కంఠంశెట్టి చంటి, వాసంశెట్టి సత్యనారాయణ,యల్లమెల్లి జగన్మోహన్, పల్లి శాంతి, రెడ్డి రామకృష్ణ, సిద్ధంశెట్టి సత్యనారాయణ, బీర ఇస్సాక్, ముద్రగడ సుబ్బారావు, కముజు వెంకటేశ్వరరావు, చోడపనీడి భాస్కరరావు, గుబ్బల మూర్తి, బయ్యే రాంబాబు, సరెళ్ళ సరిత, బొక్క ఆదినారాయణ మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఆక్వా చేపల రొయ్యలు చెరువులు

అనుమతులపై నిఘా

జిల్లా కలెక్టర్ అర్.మహేష్ కుమార్

అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ : అమలాపురం సెప్టెంబర్ 21: మల్కిపురం, సఖినే టిపల్లి మామిడికుదురు మండలాల్లో ఇసుక తవ్వకాలు,ఆక్వా చేపల రొయ్యలు చెరువులు అనుమతులు పొందాయా లేక అక్రమంగా నిర్వహిస్తున్నారా అనే అంశాలను రెవెన్యూ , సర్వే, సచివాలయ మత్స్య సహాయకులు మత్స్య, జలవనరుల శాఖ సిబ్బంది బృందంతో గుర్తించి స్పష్టమైన నివేదికలను సమర్పిం చాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశిం చారు. జిల్లా కలెక్టర్ ,జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషా%శీ%తి కాలుష్య నియంత్రణ మండలి, జల వనరుల శాఖ, మత్స్యశాఖ, రెవెన్యూ తాసిల్దారులతో శనివారం ఆక్వా చెరువులు ఇసుక తవ్వకాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి అంశానికి సంబం ధించి స్పష్టమైన వివరణతో నివేదికలు రూపొందించాలని తదుపరి మీటింగ్ నాటికి అత్యంత పారదర్శకతతో నివేదికల రూపకల్పన చేయాలని సూచించారు. బృందాలు ఒకటికి రెండు సార్లు ప్రతి అంశం పైన దృష్టి సారించి కచ్చిత త్వంతో ప్రొఫార్మా నివేదికలు ఉండే విధంగా చర్యలు గైకొనాలన్నారు జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లా డుతూ మూడు మండలాలకు చెందిన బృందాలు విచారణ అనంతరం నింపిన ప్రొఫార్మా నివేదికలను క్షుణ్ణంగా ఉండాలన్నారు చెరువులకు ఇసుక తవ్వకాలకు అనుమ తులు ఉన్నది లేనిది చెక్ లిస్ట్ ప్రకారం పరిశీలించా లన్నారు. సర్వే నెంబరు, విస్తీర్ణం, భూమి సహజ స్థితి, నీటి వనరు తాజా నీరు, సముద్రపు నీరు, ఇన్ లెట్ , అవుట్ లెట్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి నివేదిక రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమం లో కాలుష్య నియంత్రణ మండలి కార్యనిర్వాహక ఇంజనీర్ సందీప్ రెడ్డి మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు ఎన్ శ్రీనివాస్ జల వనరుల శాఖ సహాయ ఇంజనీర్లు వీఆ ర్వోలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

శ్రీవారి లడ్డూలో కల్తీ నెయ్యి వాడకమా !

- కోట్లాది మంది భక్తుల మనోవేదన
- దోషులను శిక్షించాల్సిందే
- రాష్ట్రవ్యాప్త యాత్ర చేపడతాం
- తాళ్ళూరు మఠాధిపతి

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: పరమ పవిత్రమైన శ్రీవారి ప్రసాదాల తయారీకి కల్తీ నెయ్యి వాడకాన్ని తీవ్రమైన చర్యగా పరిగణిస్తున్నామని కాకినాడ జిల్లా గండేపల్లి మండలం తాళ్ళూరు మఠాధిపతి భారతీయ ధర్మ పరిషద్ జాతీ య ప్రధాన కార్యదర్శి పొడుగు వెంకట సత్యనారాయణ ప్రసాద్ ఆచార్పులు పేర్కొన్నారు. ఈమేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేసారు. సాక్షాత్తు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు దీనిపై ప్రకటన చేయడంతో ప్రపంచం లోని శ్రీవారి భక్తులు మానసిక్ ఆందోళనకు గురికావడమే కాకుండా నివ్వెర పోయారని ఆయన పేర్కొన్నారు. "కలౌ వేంకటనాయక కుల మతాల కతీతంగా కొనియాడే కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ఇంతటి ఘోర మైన అపచారమా! అని ఆయన ప్రశ్నించారు. దీని ప్రభావంతో మరెన్నో విపత్తులను చవిచూడాల్సి వస్తోందేమోనని, ప్రకృతి ప్రకోపిస్తుందేమోననే ఆందోళనలతో మానవాళి ఆవేదన చెందుతోందని ఆయన పేర్కొ న్నారు. ఇలాంటి సంఘటనలు ఉపేక్షింప రాదని, దీనివెనుక ఎంతటి పెద్ద వాళ్ళున్నా సరే శిక్షించాల్సిందేనని, ఆ శిక్ష మావత్తు ప్రపంచం హర్షించేలా కూడా ఉండాలని, మానవ సమాజం హమ్మయ్య అని ఊపిరి పీల్చు కుని, ప్రశాంతంగా జీవించేలా ఉండాలని ఆయన అభిప్రాయ పడ్డారు. ఇలాంటి వారిని ధర్మం విడిచిపెట్టదని, శ్రీవారు విడిచి పెట్టరని ఆయన హెచ్చరించారు. ఈవిషయాన్ని తాము అత్యంత తీవ్రమైన చర్చగా పరిగణిస్తూ, అతి తొందరలో దీనికి సంబందించి. ఆత్మీయ సనాతన ధర్మ సహచరులతో చర్చించి, రాష్ట్ర వ్యాప్తంగా యాత్ర చేసి, ప్రతి ఒక్కరివి వచైతన్య వంతులుగా ముందుకు సాగేలా కార్యాచరణ చేస్తామని ఆయన ప్రకటించారు. నిజానికి ఈ వార్త తెల్సిన వెంటనే ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటుందని యావత్ ప్రపంచం ఎదురు చూస్తోందని ఆయన పేర్కొన్నారు. తప్పు చేసిన వారిని భగవంతుడు తప్పకుండా శిక్షిస్తాడని, అయితే నిజం తెలిసాక తప్పు చేసిన వారిని ప్రభుత్వమే తొందరగా శిక్షిస్తే, తిరుమిల తిరుప తి శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆశీస్సులతో పాటు ప్రజల దీవెనలు కూడా ఎల్లప్పుడు లభిస్తాయనడంలో సందేహం లేదని వెంకట సత్యనా రాయణ ప్రసాద్ ఆచార్పులు పేర్కొన్నారు. అందుకే త్వరగా సరైన చర్య చేపట్టి, భక్తుల మనోభావాలు కాపాడాలని ఆయన కోరారు.

బడుగు బలహీన వర్గాల అభివృద్ధే ఎన్డీఏ ప్రభుత్వ ధ్యేయం: బత్తుల

- గోనగూడెన్ని అభివృద్ధి చేసే బాధ్యత మాది

కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ : ఎన్డీఏ ప్రభుత్వం అధికారం చేపట్టిన వంద రోజుల్లో అన్ని వర్గాల ప్రజల మన్ననలను పొందగలిగామని రాష్ట్ర అభివృద్ధితో పాటు బడుగు బలహీన వర్గాల జీవన ప్రమాణాలు పెంచడమే ఎన్డీఏ ధ్యేయమని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అన్నారు. శనివారం పశ్చిమ గోనగూడెంలో సర్పంచ్ రొంగల దేవికా శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన"ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున విచ్చేసి, ఎన్డీఏ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బత్తుల మాట్లాడుతూ రాష్ట్రానికి తీవ్ర ఆర్థికలోటు ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమరావతి అభివృద్ధికి 15వేల కోట్ల రూపాయలు, ఆంధ్రుల జీవనాడి పోలవరానికి 12,500 కోట్ల రూపాయలు, మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల నియామకం, రాజధాని కౌవుల రైతులకు 400 కోట్లు విడుదల, నిరుపేదలకు మూడు సెంట్లు ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షలకు పెంపు, కోరుకొండ మండలానికి వచ్చే విద్యా సంవత్సరానికి డిగ్రీ కాలేజ్, రాజానగరం మండలా నికి పాలిటెక్నిక్ కళాశాల వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ఎన్డీఏ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. ఆరు పదుల వయస్సులోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పది రోజులపాటు అలుపెరగని పోరాటం చేసి వరద బాధితులను అన్ని విధాల ఆదుకొని అన్ని వర్గాల ప్రజల మన్ననలు ఎంతగానో పొందారన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఒక్క రోజు లోనే 13 వేలకు పైగా పంచాయతీల్లో ఎన్ఆర్ఈజీఎస్ గ్రామసభ నిర్వహించి రికార్డు నెలకొల్పారన్నారు. స్వర్ణ పంచాయితీల పేరుతో ఎన్ఆర్ఈజీఎస్ కూలీలకు 400 కోట్ల రూపాయల పనులు కల్పించారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తనయుడు లోకేష్ సుమారు 50 వేలకు పైగా ప్రజల నుండి అర్జీలు స్వీకరించి వాటిని పరిష్కరించారన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం వంద రోజుల్లో చేపట్టిన వంద కార్యక్రమాలు ఎంపీడీవో నరేష్ కుమార్ ప్రజలకు వివరించారు. పశ్చిమ గోనగూడెంకి ప్రత్యేక నిధులు ఇచ్చి మరింత అభివృద్ధి చేసే బాధ్యత వెంకటరమణ చౌదరి, నేను తీసుకుంటామని బత్తుల ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి మల్లికార్జునరావు, తెదేపా రాష్ట్ర కార్యదర్శులు కంటే నాగ కేశవరావు, గంగిశెట్టి చంటిబాబు, జనసేన పార్టీ నాయకులు మేడిశెట్టి శివరాం,అడ్డాల శ్రీను, ఎంపిటిసి రొంగల లక్ష్మి, కొయ్యే సామ్యూల్, మాజీ ఎంపీపీ బదిరెడ్డి రాజా, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జమాల్‌ఖాన్‌ని సన్మానించిన వాడబజార్ ప్రజలు

- మరమ్మతులు చేసి రోడ్డు సౌకర్యం కల్పించి నందుకు గౌరవ సన్మానం

చింతూరు, విశ్వం వాయిస్ న్యూస్: మండల కేంద్రంలోని గొల్ల బజారు వాడబజారు వరకు భారీ వర్షాలకు రోడ్డు పెద్దపెద్ద గోతులుగా మారడంతో ప్రజలు నడిచేందుకు కూడా వీలు లేకుం డా ఉన్నందున వాడబజారు ప్రజలు స్థానిక ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ వద్దకు వెళ్లి రోడ్డుకు గ్రావెల్ వేసి గోతులు పూడ్చి సౌకర్యం కల్పించాలని విన్నవించడం జరిగింది. ప్రజల కోరిక మేరకు తక్షణమే తన సొంత వాహనాలను ఏర్పాటు చేసి గోతులు కల్వర్టులు ఉన్నచోట గ్రావెల్ను పోసి రోడ్డును చదును చేసి సౌకర్యవంతంగా చేసినందుకుగాను మరియు వేసవిలో దాహార్తికి అల్లాడుతున్న వాడా బజార్ ప్రజల విన్నపం మేరకు 50 వేల రూపాయల ఖర్చుతో బోరును ఏర్పాటు చేసి దాహార్తిని తీర్చటం జరిగింది. అంతేగాక అంధకారం అలముకున్న తమ బజారుకు వీధిలైట్లు వేయాలని కోరగా తక్షణమే లైట్లను తెప్పించి వారికి అందజేయడం జరిగింది. దీనికిగాను కృతజ్ఞతగా శనివారం జమాల్ ఖాన్ను తమ బజారుకు పిలిపించుకొని విజ్ఞేశ్వర శిబిరం వద్ద దైవ సాక్షిగా జమాల్ ఖాన్ను శాలువాతో సన్మానించి తమకు చేసిన మర్చిపోలేని అందరిలో గుర్తుండిపోతారని ప్రజలు ఆయనను కొనియాడుతూ ఇలాంటి మంచి పనులు ఇంకా చేసే అవకాశం శక్తి సామర్థ్యాలు కలగాలని వారు అభినందనలతో కూడిన మాటలతో జమాల్ ఖాన్ను అభినందించారు. ఈ కార్యక్రమంలో జెకె సిటీ ట్రస్ట్ సెక్రటరీ ఇమ్రాన్ ఖాన్, ఎస్కే షాజహాన్, ఎస్ కే రియాజ్, నటరాజ్, అబ్రార్ ఖాన్, గ్రామస్తులు ముత్యాల శ్రీరామ్, పసుపులేటి సాల్మన్ రాజు, పొదిలి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ కోరుతూ ధర్నా

కాకినాడ కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్: పోలీస్ కానిస్టేబుల్ భర్తీ ప్రక్రియ చేపట్టి వెంటనే పూర్తిచేయ్యాలని డిమాండ్ చేస్తూ డివైఎఫ్ఐ,ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా జరిగింది.తొలుత జిల్లా పరిషత్ సెంటర్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇచ్చిన 6,100 పోలీస్ కానిస్టేబుల్ నోటిఫికేషన్లో 95, 208 మంది పోలీస్ అభ్యర్థులు ప్రాథమిక రాత పరీక్ష వ్రాసి అర్హత సాధించారని,వీరికి దేహదారుఢ్య, మెయిన్స్ రాత పరీక్షలు ఇప్పటివరకు నిర్వహించలేదన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం గంగ సూరిబాబు, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి టి రాజా సంయుక్తంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని గత రెండు సంవత్సరాలుగా కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేయకుండా కాలయాపన చేస్తున్నారని వాటిని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనాకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమానికి డివైఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ పాండవులు దుర్గాప్రసాద్ అధ్యక్షత వహించడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమంలో క్వాలిఫై అయిన పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులు కె. పవన్ కళ్యాణ్, ఎల్. జోగరావు, కె. పూర్ణ, ఎన్. అంజి, జయ యాదవ్, ఐ. శ్రీను, కె. భాస్కరరావు, కె. కళ్యాణ్. తదితరులు పాల్గొన్నారు.

జీజీహెచ్‌లో నాలుగు రోజుల పాటు గర్భాశయ క్యాన్సర్‌కు స్క్రీనింగ్ క్యాంప్ నిర్వాహణ

కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్: ఈ నెల 23 నుంచి 26వ తేదీ వరకు నాలుగు రోజులు పాటు కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జీజీహెచ్ లో ప్రసూతి, గైనకాలజీ, రేడియేషన్ ఆంకాలజీ –గ్లోబల్ (పీఐఎన్సీసీ) విభాగం సంయుక్త గర్భాశయ క్యాన్సర్‌ను నిరోధించేందుకు గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపును నిర్వహిస్తోందన్నారు. ఆసక్తి కలిగిన మహిళాలు ఈ నెల 23 నుంచి 26 వరకు జీజీహెచ్ గైనకాలజీ ఓపీడీ ఎస్ఆర్ఎంటీ బ్లాక్ వద్ద పరీక్షలు చేయించుకోవచ్చన్నారు. ఈ నాలుగు రోజులలో సుమారు 500 మంది మహిళలకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలనే లక్ష్యంతో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. వివిధ శాఖల్లో పని చేస్తున్న మహిళా సిబ్బంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ స్క్రీనింగ్ పరీక్షలకు హాజరయ్యే మహిళలు తమ వివరాలను ముందుగా 8885253889 వాట్సాప్ ఫోన్ నెంబర్ లేదా rormckkd@gmail.com ఈ–మైల్ ఐడీకి వివరాలు పంపించి, తమ పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు.

భవన నిర్మాణ రంగంలో పని చేసే వారు కార్మికులుగా నమోదు చేసుకోండి

- కార్మిక శాఖ సహాయ కమిషనర్ టి నాగలక్ష్మి

అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ : భవన నిర్మాణ రంగంలో పని చేసే వారు కార్మికులుగా నమోదు చేసుకోవాలని జిల్లా కార్మిక శాఖ సహాయ కమిషనర్ టి నాగలక్ష్మి పేర్కొన్నారు. శనివారం కోనసీమ జిల్లా కార్యాలయంలో భవన నిర్మాణ కార్మికులు యూనియన్ నాయకులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పనిచేసే ప్రతికార్మికుడు భవన నిర్మాణ కార్మికులుగా నమోదు చేయించుకోవాలని సహాయ కార్మి కశాఖ కమిషనర్ తెలిపారు. అదేవిధంగా గతంలో కార్మికులుగా నమోదు చేయించుకున్న వారు రెన్యువల్ చేయించు కోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు ఈ శ్రమ్ పోర్టల్ లో అసంఘటిత రంగ కార్మికులు నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కోనసీమ జిల్లాలో భవన నిర్మాణ రంగానికి సంబంధించిన సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

ట్రాఫిక్ రూల్స్‌పై జిల్లా ఎస్పీ అవగాహన కార్యక్రమం

కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ : రోడ్డు ఆక్సిడెంట్ లు తగ్గించాలనే ఉద్దేశంతో కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఉత్తర్వులు మేరకు మరియు కాకినాడ ఎస్ డీపీవో రఘువీర్ విష్ణు సారథ్యంలో, కాకినాడ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు 1 & 2 పోలీస్ స్టేషన్ పరిధిలో గల మషీద్ జంక్షన్ నందు రోడ్డు పై ప్రయాణిస్తున్న వాహనదారులకు మరియు పాదచారులకు రోడ్ యాక్సిడెంట్లను తాగించాలనే ఉద్దేశంతో ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కార్యక్రమము నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ఉన్న స్థాయి అధికారులు పలు సూచనలు చేశారు. మోటార్ సైకిల్స్ నడిపే ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, మైనర్ డ్రైవింగ్, అతి వేగముగా నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం వలన కలుగు ప్రమాదాలు గురించి మరియు వాటి నివారణకు వాహన చోధకులు తీసుకోవాల్సిన జాగ్రత్తల కోసం వారికి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు వ్యాపారస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

ఇది మంచి ప్రభుత్వం పోస్టర్లు అంటించలేము

సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలో ఉన్న అన్ని గ్రామాల సచివాలయ ఉద్యోగులు ఇది మంచి ప్రభుత్వం పోస్టర్లు అంటించలేమని మండల ప్రజాపరిషత్ కార్యాలయానికి చేరుకున్నారు. ఇంటింటా తిరిగి ఇది మంచి ప్రభుత్వం పోస్టర్లు అంటించడం కరపత్రాలు పంచడం చేయలేమని ఎంపీడీవో కే రమేష్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఎంపీడీవో రమేష్ వినతి పత్రాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలో ఉన్న అన్ని సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. ఇది ఇలా ఉంటే గత ప్రభుత్వంలో గడప గడపకు కార్యక్రమంలో ఇంటింటా తిరిగి నువ్వే మా నమ్మకం జగన్ పోస్టర్లు, స్టిక్కర్లు, కరపత్రాలు పంచిన సచివాలయం ఉద్యోగుల తీరు విమర్శలకు తావిస్తోంది.

కాకినాడ బీచ్‌ను పర్యాటక ప్రాంతంగా

అన్ని ఆకర్షణలతో తీర్చిదిద్దేందుకు సంసిద్ధం చేస్తున్నాం..

- జనవరిలో బీచ్ ఫెస్టివల్ నిర్వహించేందుకు సన్నాహాలు....
- అక్టోబర్ నాటికి పర్యాటకులకు వినియోగంలోకి కాకినాడ బీచ్ ఫ్రంట్ పార్క్
- ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సూచనల కనుగుణంగా రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి చర్యలు
- పిఠాపురంలోని యూ.కొత్తపల్లిలో స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ సందర్శన.. అడ్డంకులు అధిగమించి త్వరలోనే అదుబాటులోకి తెస్తామని హామీ....
- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్..

కాకినాడ రూరల్‌వీ విశ్వం వాయిస్ న్యూస్: కాకినాడ బీచ్ ఫ్రంట్ పార్క్‌ని అభివృద్ధి చేసి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు సంసిద్ధులుగా ఉన్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు.. శనివారం కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, ఆర్ డి తో కలిసి మంత్రి కందుల దుర్గేష్ కాకినాడ బీచ్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు.. స్థానికంగా పర్యాటక అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యలను అధికారులని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఎంతో అద్భుతమైన సముద్రం ఒకవైపు, పక్కనే ఆనుకొని బ్యాక్ వాటర్‌తో కూడిన ఫ్రాక్ మరోవైపు, సమీపంలో పచ్చదనంతో కలిపి సుందరమైన ప్రాంతంగా కాకినాడ బీచ్ పర్యాటకులను ఆకర్షిస్తుందన్నారు. గతంలో కాకినాడ బీచ్ ప్రాంతాన్ని పట్టించుకోకపోవడం వల్ల అభివృద్ధి కుంటుపడిందన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో స్వదేశీ దర్శన్ పథకం కింద కొన్ని అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించినప్పటికీ వాటిని పూర్తి చేయడంలో అశ్రద్ధ వహించారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని పర్యాటక ప్రాజెక్టులను పట్టాలెక్కించాలని భావించిందని తద్వారా పర్యాటక రంగంలో అభివృద్ధి సాధించాలని సంకల్పించింది అన్నారు.. ఈ నేపథ్యంలో కాకినాడ బీచ్ ప్రాంతంలో పర్యటిస్తున్నామన్నారు. జనవరి నాటికి కాకినాడ బీచ్ ప్రాంతంలో బీచ్ ఫెస్టివల్ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఈ క్రమంలో అక్టోబర్ నాటికి జెట్ స్పీస్, వాటర్ స్పోర్ట్స్ ఏర్పాటు చేసి సుందర ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.. అక్టోబర్ మొదటి, రెండవ వారం నాటికి ఈ ప్రాంతం పర్యాటకులకు వినియోగంలోకి తెచ్చేలా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడతామన్నారు.. ఇంకా ఏవైనా పనులు మిగిలిపోయి ఉంటే అంచలంచెలుగా వాటిని పూర్తి చేస్తామన్నారు.. ప్రధానంగా బీచ్ ప్రాంతంలో 16 రూములు, కెఫ్టేరియా, ఫౌంటెన్సును అభివృద్ధి చేయాలని భావించామన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను ప్రారంభోత్సవానికి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తామని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. పిఠాపురంలోని యూ.కొత్తపల్లిలో స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ సందర్శించిన అనంతరం మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ గత పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడం, న్యాయపరమైన సమస్యలతో మంచి ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించి, ప్రారంభించిన స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ నిర్వీర్యమైందన్నారు. ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో, స్థానిక నాయకత్వంతో కలిసి త్వరిత గతిన న్యాయపరమైన చిక్కులను అధిగమించి అందుబాటు లోకి తెస్తామన్నారు.. ఎంతో ప్రాముఖ్యత సంతరించుకున్న హోటల్ మేనేజ్మెంట్ రంగంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని ఈ నేపథ్యంలో అడ్డంకులు తొలగించి, నిధులు సమీకరణ చేసి హోటల్ మేనేజ్మెంట్ సంస్థను త్వరితగతిన ప్రారంభిస్తామన్నారు. తద్వారా కిచెన్, ఫ్రంట్ ఆఫీస్, అన్ని విభాగాల్లో శిక్షణ పొందిన విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. అనంతరం కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ కాకినాడ పార్లమెంట్ పరిధిలోని స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ లో స్థానిక విద్యార్థుల కోటా అంశం ఆలోచించాలని కోరారు. ఉత్తీర్ణులైన ప్రతి విద్యార్థికి నూటికి నూరు శాతం ఉపాధి కలిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పర్యటనలో స్థానిక ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, ఆర్ డి, జిల్లా పర్యాటక శాఖ అధికారి పోశయ్య తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసులో ముగ్గురు అరెస్టు..

- ఇరువురి కోసం గాలింపు...
- త్రీటౌన్ సీఐ సత్యనారాయణ వెల్లడి

కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ : కాకినాడ నగరం బాలాజీ చెరువు సెంటర్లో ఈనెల 15వ తేదీన జరిగిన హత్య కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసామని వీటిలో భాగస్వామ్యం ఉన్న మరో ఇద్దరి కోసం గాలిస్తున్నట్లు కాకినాడ త్రీ టౌన్ సిఐ కెవిఎస్ సత్యనారాయణ తెలిపారు. ఆయన త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం హత్య కేసుకు సంబంధించి వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా సిఐ సత్యనారాయణ మాట్లాడుతూ అయినవిల్లి మండలం వీరవల్లి పాలెం గ్రామానికి చెందిన మృతుడు ముద్రగడ ఈశ్వర దుర్గాప్రసాద్ సామర్లకోట మండలం జి మేడపాడు గ్రామానికి చెందిన కత్తుల దుర్గ అనే ఆమెతో నాలుగేళ్ల నుండి వివాహేతర సంబంధం జరుపుతున్నాడని సుమారు 45 రోజుల క్రితం కాకినాడ అర్బన్ ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా ఉన్న ఇంట్లోకి అద్దెకు దిగినట్లు చెప్పారు. కత్తుల దుర్గతో పాటు తనకు తెలిసిన కొంతమంది మహిళలను తీసుకువచ్చి వ్యభిచారం చేయించేదని ఈ మధ్యకాలంలో మృతుడు దుర్గాప్రసాద్ అవసరాలకు సరిపడా డబ్బులు ఇవ్వడం లేదని గొడవ పడేవారన్నారు. అంతేగాక వ్యభిచారం చేస్తున్న విషయాన్ని దుర్గ భర్తకు చెప్తానని దుర్గ ప్రసాద్ బెదిరించేవాడని సత్యనారాయణ తెలిపారు. ఈ విషయంపై ఈనెల 14వ తేదీన మధ్యాహ్నం సమయంలో మృతుడు దుర్గాప్రసాద్ కత్తుల దుర్గకు గొడవ జరిగిందని ఈ విషయాన్ని వరుసకు తమ్ముడయ్యే సామర్లకోట బ్రౌన్ పేటకు చెందిన కాకర నాగేశ్వరరావు ఫోన్ ద్వారా తెలిపిందన్నారు. నాగేశ్వరరావు అతను స్నేహితుడు పార్ల రాంబాబులు కలిసి మృతుడు ఈశ్వర్ దుర్గాప్రసాద్, దుర్గ ఉంటున్న ఇంటికి వచ్చి అతని చంపాలనే ఉద్దేశంతో అప్పటికే ఆ ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్న మరో ఆడ, మగ వ్యక్తులు సహాయంతో ఈశ్వర్ దుర్గాప్రసాద్ కాళ్లు చేతులను కట్టేసి ఈ ఐదుగురు ముద్దాయిలు సీలింగ్ ఫ్యాన్ హెడ్, కర్టెన్ రాడ్డు, సైకిల్ పెడల్ రాడ్, ఫ్యాన్ రాడ్లతో మృతుడు ఈశ్వర దుర్గాప్రసాద్ మొహం, కాళ్లు, చేతుల మీద కొట్టడంతో ఆయన చనిపోతారన్నారు. అతని మృతదేహాన్ని ఇంటి వెనుక బాత్రూం వద్ద పడేసి అక్కడి నుంచి వారు పరార్ అయ్యారని చెప్పారు. ఈ కేసుపై పోలీసు మూడు బృందాలుగా ఏర్పడి శుక్రవారం కాకినాడ మెక్లారిన్ స్కూల్ దగ్గర స్కూల్ బిల్డింగ్లో ముద్దాయిలైన కత్తుల దుర్గ, కాకర నాగేశ్వరరావు, పార్ల రాంబాబులను అరెస్టు చేశామని చెప్పారు. మరో ఇద్దరు నిందితుల గురించి బృందంగా గాలిస్తున్నామన్నారు. ఈ అరెస్ట్ విషయంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై ఎం సాగర్ బాబు, వన్ టౌన్ ఎస్సై పివిసీ స్వామి నాయుడు, ఇతర పోలీసు సిబ్బందిని కాకినాడ డిఎస్పి రఘువీర్ విష్ణు అభినందించారని తెలిపారు. ముద్దాయిలను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా కోర్టు రిమాండ్ విధించినట్లు సిఐ పేర్కొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా గురజాడ వెంకట అప్పారావు జయంతి

చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్: అల్లూరి జిల్లా చింతూరు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో గురజాడ వెంకట అప్పారావు జయంతిని ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. రత్న మాణిక్యం తెలియజేసారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గురజాడ అప్పారావు సాహితీ వేత్తగా మిగిలిపోలేదని,గొప్ప సంఘ సంస్కర్తగా నిలిచారని,గురజాడ తెలుగు భాష ఉన్నంత వరకు జీవించి ఉంటారని,ఆధునిక మహిళకు నిర్వచనం చెప్పిన వ్యక్తి మన "గురజాడ" అన్నారు. కళాశాల వైస్.ప్రిన్సిపాల్ ముల్లి శేఖర్ మాట్లాడుతూ గురజాడ వెంకట అప్పారావు గారి రచనలను వివరిస్తూ ముఖ్యంగా కన్యాశుల్కం నాటకం ఆనాటి ప్రజలపై ఎలాంటి ప్రభావం చూపించిందో చక్కగా వివరించారు. తెలుగు విభాగాదిపతి కె.శ్రీదేవి మాట్లాడుతూ అనేక కష్టాలు పడి విద్యను ఎలా అభ్యసించారో,తన రచనల ద్వారా సామాజిక పరివర్తనకు ప్రయత్నించిన "మహాకవి" అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జి. వెంకట్రావు,ఆర్. సిచ్. నాగేశ్వరరావు, డా.వై.పద్మ,కె.శకుంతల. జి.హారతి, ఎస్.అప్పనమ్మ, కె.శైలజ, కె.శ్రీలక్ష్మి, ఆర్. మౌనిక, జి.సాయికుమార్, పి. అలివేలు, ప్రకాష్, శ్రీనివాసరావు, సుభద్ర మరియు అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

గురజాడ అప్పారావు గొప్ప సంఘసంస్కర్త

- జిల్లా కలెక్టర్ షణ్మోహన్

కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ : సమాజంలోని దురాచారాలను రూపుమాపేందుకు విశేష కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త గురజాడ వెంకట అప్పారావు అని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి పేర్కొన్నారు. నవయుగ వైతాళికుడు, మహాకవి, అభ్యుదయ కవితా పితామహుడిగా పేరుపొందిన గురజాడ వెంకట అప్పారావు 162వ జయంతిని పురస్కరించుకుని శనివారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్..జిల్లా రెవెన్యూ అధికారి డా.డి.తిప్పేనాయక్ తో కలిసి గురజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాలలో వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు, కన్యాశుల్కం, మూఢనమ్మకాలు వంటి దురాచారాలను నిర్మూలించేందుకు గురజాడ వెంకట అప్పారావు విశేష కృషి చేశారని కొనియాడారు. రచయితగా, సాహితీకారుడిగా, హేతువాదిగా, అభ్యుదయ కవిగా, సంఘసంస్కర్తగా ఆయన చేసిన రచనలు నేటికీ ప్రజల మన్నులు పొందుతున్నాయని ఆయన తెలిపారు. గొప్ప సంఘసంస్కర్తగా గురజాడ అప్పారావు సమాజానికి చేసిన సేవలను నేటి సమాజంలోని ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో రామ్మోహన్ రావు, వివిధ విభాగాల అధిపతులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

దసరా మహోత్సవాలకు రాట ముహూర్తం

రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ : రాయవరం మండలం చెల్లూరు గ్రామంలో వేంచేసియున్న బాలత్రిపుర సుందరి సమేత అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో రాబోయే దసరా ఉత్సవాలు పురస్కరించుకొని శుక్రవారం రాట మంచి చేశారు ఆలయ ప్రాంగణంలో ఉదయం గం 9:30 నిమిషములకు రాటకు పూజల నిర్వహించి చలువ పందిళ్ల పనులు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో తెదేపా గ్రామశాఖ అధ్యక్షుడు చుండ్రు వీర్రాజు,మాజీ వైస్ ఎంపీపీ దేవు శ్రీను,గుణ్ణం బాబి,బొంతు సత్యనారాయణ, రిమ్మలపూడి సత్తియ్య చౌదరి,మాజీ సర్పంచి నూనె శ్రీదేవి,తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సబ్సిడీపై విత్తనాలు ఎరువులు పంపిణీ

చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్: మండలంలోని రైతులకు సబ్సిడీపై ఎరువులు విత్తనాలను శనివారం వ్యవసాయ అధికారి డి శ్రీనివాసరావు. ఎంపీపీ కమల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ సన్న చిన్న కారు రైతులకు ముందుగా యూరియా సబ్సిడీ పై ఆర్బీకే కేంద్రాలు లో ఆధార్ కార్డు ద్వారా అందజేస్తామన్నారు. రైతు ప్రతి కార్డుకు 8 కేజీలు అందజేస్తున్నామని. మినుములు 100 క్వింటాళ్లు. పెసలు 65 క్వింటాళ్లు సిద్ధంగా ఉన్నాయని. ప్రతి రైతు సేవా కేంద్రంలో రైతులు ఆధార్ జిరాక్స్ కార్డులు తీసుకొని పొందవచ్చు అన్నారు. ఆర్.బి.కె కొమ్మూరు మరియు ఏజీ కోడేరు కేంద్రాల్లో పటాస్. యూరియా అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు సకాలంలో వచ్చి సబ్సిడీ ద్వారా ప్రభుత్వం అందించే ఎరువులను విత్తనాలను తీసుకోవాలని ఈ సందర్భంగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్ జి శరత్. ముత్తయ్య. నవీన్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

'దేవర' కోసం స్నేహితుడు చరణ్ ని పిలవలేడా?



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్-యంగ్ టైగర్ ఎన్టీఆర్ మంచి స్నేహితులు అన్న సంగతి తెలిసిందే. ఇదర్నీ 'ఆర్ ఆర్ ఆర్' కలపడంతో మంచి స్నేహితులయ్యారు. నా డార్లింగ్ తారక్ అంటూ ఎంతో ప్రేమ చూపించాడు చరణ్. అలాగే తారక్ కూడా అంతే ప్రేమను చరణ్ పై చూపించాడు. 'ఆర్ ఆర్ ఆర్' తో ఇద్దరు గ్లోబల్ స్టార్లు అయ్యారు. పాన్ ఇండియాలో మార్కెట్ క్రియేట్ చేసుకున్నారు. మరి అంత క్లోజ్ గా ఉండే చరణ్-తారక్ మధ్య 'దేవర' రిలీజ్ సందర్భంగా ఓ ఇంట్రెస్టింగ్ ఇంటర్వ్యూ ఏర్పాటు చేస్తే ఎలా ఉంటుంది? అనే ఆలోచన కొందరిలో మొదలైంది. తారక్ పిలిస్తే చరణ్ రాకుండా ఉంటాడా? కానీ ఆ ఛాన్స్ తారక్ ఇంత వరకూ తీసుకోలేదు. తన ఇంటర్వ్యూలను సిద్దు జొన్నలగడ్డ.. విశ్వక్ సేన్ తో ముగించిన సంగతి తెలిసిందే. తారక్ తో పాటు దర్శకుడు కొరటాల శివ కూడా పాల్గొన్నారు. అది నెట్టింట వైరల్ అవుతుంది. అది వైరల్ అవ్వడంతో నే చరణ్ పేరు తెరపైకి వచ్చింది. ఇంకాస్త గతంలోకి వెళ్తే మహేష్ ని సైతం తారక్ ఓ సందర్భంలో ప్రచార పరంగా తీసుకొచ్చారు. తారక్ నటించిన ఓ సినిమా ఈవెంట్ కోసం మహేష్ అభిమానుల మధ్య లోకి వచ్చి మాట్లాడారు. అంతకు ముందు మహేష్ నటించిన సినిమా కోసం తారక్ కూడా అతిథిగా హాజరై మాట్లాడారు.

రివీలింగ్ బ్లౌజ్‌లో చెలరేగిన శ్రీయ!

గత కొంతకాలంగా శ్రీయ కోశ్చీవ్ ఫోటోషూట్లు అంతర్జాలంలో దుమారం రేపుతున్న సంగతి తెలిసిందే. పెళ్లి తర్వాతా ఈ భామ హద్దులు చెరిపేసి చెలరేగిపోతోంది. భర్త కోశ్చీవ్ తో పబ్లిక్ లోనే హగ్గులు, కిస్సులతో రెచ్చిపోతున్న శ్రీయ, ఫోటోషూట్ల విషయంలో దుమ్ము దులిపేస్తోంది. ఇలా అయితే లాభం లేదు. నేటితరంతో పోటీపడాలంటే తాడో పేడో తేల్చాల్సిందే అన్నట్టుగా ఉంది శ్రీయ వ్యవహారం. తాజాగా శ్రీయ మరోసారి తనదైన శైలిలో ఫోటోషూట్ లో రివీలింగ్ డ్రెస్ లో చెలరేగిపోవడం హాట్ టాపిక్ గా మారింది. శ్రీయ బ్లౌజ్ ఊహించిన దానికంటే స్పెసీగా డిజైన్ చేయడం ఇక్కడ గమనించదగినది. ఇది రొటీన్ కి భిన్నంగా తన ఇన్నర్ అందాలను ఒక రేంజులో ఎలివేట్ చేస్తోంది. సీనియర్ బ్యూటీ తగ్గేదేలే అన్నట్టుగా చెలరేగిపోయింది.

శ్రియా శరణ్ దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమలో అత్యంత పాపులర్ నటీమణులలో ఒకరిగా వెలుగుతోంది. పెళ్లి తర్వాతా ఈ భామ షైన్ అవుతున్న తీరు నిజంగా ఆశ్చర్యపరుస్తోంది. శ్రీయ కంటే చాలా ఆలస్యంగా వచ్చి కనుమరుగైన చాలా మంది భామలతో పోలిస్తే ఇప్పటికీ అదే గ్లామర్ తో దుమ్ము రేపుతోంది. ఫ్యాషన్ ఐకాన్‌గా శ్రియా శరణ్ తనను తాను ఆవిష్కరించుకుంటున్న తీరు ఆశ్చర్యపరుస్తోంది. ఇటీవలే SIIMA బిజినెస్ అవార్డ్ నైట్ ఈవెంట్‌కు హాజరైనప్పుడు గుబులు రేపే లుక్ తో కనిపించింది. ఇంతలోనే ఇప్పుడు టూమచ్ రివీలింగ్ డ్రెస్ లో దుమారం రేపింది. దీనికి ఒక నెటిజన్ స్పందిస్తూ మిరుమిట్లుగొలిపే అందం అని ప్రశంసించారు. శ్రియా శరణ్ చివరిగా డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ప్రీమియర్ అయిన హిందీ సిరీస్ షోటైమ్ లో కనిపించింది. మిహిర్ దేశాయ్ - అర్చిత్ కుమార్ దీనికి దర్శకత్వం వహించారు. తారాగణంలో నసీరుద్దీన్ షా, ఇమ్రాన్ హష్మీ, మహిమా మక్వానా, మౌని రాయ్, రాజీవ్ ఖండేల్‌వాల్, శ్రియా శరణ్, విశాల్ వశిష్ఠ వంటి పేర్లు ఉన్నాయి. ధర్మాటిక్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కరణ్ జోహార్, అపూర్వ మెహతా, సోమెన్ మిశ్రా , మిహిర్ దేశాయ్ ఈ షోను నిర్మించగా, ఆనంద్ భాస్కర్ సంగీతం అందించారు. తదుపరి తన ప్రాజెక్టుల గురించి ప్రకటించాల్సి ఉంది.

సినీ విన్యాస CINEMA

క్లోజప్ లో అందాలతో సోఫి

బాలీ వుడ్ ప్రేక్షకులను తన అందంతో మెప్పిస్తున్న ముద్దుగుమ్మ సోఫి చౌదరి. కేవలం హీరోయిన్ గానే కాకుండా టీవీ షో ల ద్వార సైతం సోషి ఆకటుకుంటూ ఉంది. మల్టీ ట్యాలెంటెడ్ అనిపించుకుంటూ సోషల్ మీడియాలో రెగ్యులర్ గా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేస్తూ ఆకట్టుకునే సోఫి చౌదరి మరోసారి అందమైన ఫోటోలను నెట్టింట షేర్ చేసింది. ఈసారి క్లోజప్ షాట్ లో సోఫి చౌదరి చూపు తిప్పుకోనివ్వడం లేదు. అందాల ముద్దుగుమ్మ సోఫి చౌదరి క్లీ వేజ్ షో తో మతి పోగొడుతోంది అంటూ నెటిజన్స్, ఫాలోవర్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఆకట్టుకునే అందం సోఫి సొంతం అంటూ కామెంట్స్ చేస్తున్నారు. మాంచెస్టర్ లో పుట్టి లండన్ లో పెరిగిన సోఫి చౌదరి బ్రిటిష్ గాయనిగా గుర్తింపు దక్కించుకుంది. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ లో సోఫి చౌదరి చదివింది. సోషల్ మీడియాలో అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా రెగ్యులర్ గా వార్తల్లో ఉండటంతో పాటు హీరోయిన్ గానూ సినిమాలు చేస్తూ బిజీ బిజీగా ఉంది. ఆకట్టుకునే అందం ఈ అమ్మడి సొంతం అవ్వడం వల్ల సినిమాల్లో ఆఫర్లు వరుసగా వచ్చాయి. అయితే ఎక్కువ శాతం సోఫి ప్రత్యేక పాత్రలు, పాటల్లో మాత్రమే కనిపించింది. గాయనిగా కూడా సోఫి మంచి పేరు దక్కించుకునేందుకు ప్రయత్నించింది అనడంలో సందేహం లేదు. నటన, గాయిని మాత్రమే కాకుండా భరతనాట్యం లోనూ ట్రైనింగ్ తీసుకున్న కారణంగా మంచి డాన్సర్ గా గుర్తింపు సొంతం చేసుకుంది. లండన్ లో నాలుగు సంవత్సరాల పాటు డాన్స్ లో శిక్షణ తీసుకున్న సోఫి అంతర్జాతీయ స్థాయి వేదుకల్లో పలు సార్లు స్టేజ్ షో లు ఇవ్వడం జరిగింది. పాశ్చాత్య శాస్త్రీయ సంగీతం ను నేర్చుకోవడం ద్వారా సింగర్ గా సైతం పలు స్టేజ్ షో లు చేసింది. భారతీయ నటిగా ఈ అమ్మడు 2005 లో ఎంట్రీ ఇచ్చింది. అప్పటి నుంచి హిందీ సినిమాల్లో నటిస్తూ అభిమానులను సొంతం చేసుకుంది, అన్ని రంగాల్లోనూ తనదైన ముద్ర వేయడం ద్వారా ప్రేక్షకులను మెప్పించింది.

42 ఏళ్ల సోఫి చౌదరి ఇండస్ట్రీలో అడుగు పెట్టి దాదాపు 20 ఏళ్లు అవుతుంది. అయినా ఇంకా ఆఫర్లు వస్తూనే ఉన్నాయి. ఈ మధ్య కాలంలో కేవలం సినిమాలు మాత్రమే కాకుండా సిరీస్ లు, ప్రత్యేక పాటలు, సోషల్ మీడియా ఫోటో షూట్స్ తో రచ్చ చేస్తోంది. టీవీ షో ల్లో హోస్ట్ గా, పలు రియాల్టీ షోల్లో కంటెస్టెంట్ గా సైతం సోఫి సందడి చేసింది. సాధారణంగా నాలుగు పదుల వయసుకు చాలా మంది ముద్దుగుమ్మలు కనిపించుకుండా పోతారు.

కానీ ఈ అమ్మడు మాత్రం ఇతర హీరోయిన్స్ కి తాను విభిన్నం అన్నట్లుగా ఈ ఫోటోలతో చెప్పకనే చెబుతోంది.

రాయవరంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

ముఖ్యథితిగా ఎమ్మెల్యే వేగుళ్ళ

రాయవరం విశ్వం వాయిస్ న్యూస్ :-కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తిచేసుకున్న సంధర్భంగా శనివారం రాయవరం మండలం, రాయవరం గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వ హిం చారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు పాల్గొ న్నారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ వందరోజుల్లోనే సంక్షేమం, అభి వృద్ధి కార్యక్రమాలను చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పంచాయితీలు, మున్సిపల్ నిధులు రూ.12 వేల కోట్లు దారి మళ్లిస్తే తమ ప్రభుత్వం వచ్చాక పంచాయితీలకు రూ.1452 కోట్లు విడుదల చేసిందన్నారు.రైతుల ధాన్యం బకాయిలు రూ.1674 కోట్లు విడుదల చేశారన్నారు. ఆరోగ్యశ్రీకి జగన్ రూ.1600 కోట్లు బకాయిలు పెట్టాగా తమ ప్రభుత్వం రూ.700 కోట్లు బకాయిలు చెల్లించారన్నారు. అదేవిధంగా నీరు-చెట్టు బకాయిలు రూ.256 కోట్లు, రాజధాని కౌలు రైతుల బకా యిలు రూ.400 కోట్లు,పేదల గృహనిర్మాణ బకాయిలు రూ.50 కోట్లు చెల్లించటం జరిగిం దన్నారు.చేనేత వృత్తిదారులకు జీఎస్టీ ఎత్తివేత,గృహ నిర్మాణానికి అదనంగా రూ.50 వేలు మంజూరు చేయటం జరిగిందన్నారు. విశాఖ రైల్వే జోన్ కు మడపర్లోవలో 52 ఎకరాలు పూర్తి హక్కులతో కేటా యించిన ఘనత తమ కూటమి ప్రభుత్వానిదేనని ఎమ్మెల్యే అన్నారు.ఈకార్యక్రమంలో రాయవరం మండల కూటమి నాయకులు,కార్యకర్తలు, రాయవరం గ్రామ ప్రజలు, అధికారులు,తదితర్లు పాల్గొన్నారు.

రిజర్వేషన్లు వ్యతిరేకి రాహుల్ గాంధీ

- బీజేపీ ఓబీసీ మోర్చా



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: దేశ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ తూర్పు గోదావరి జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కాలెపు సత్య సాయి రామ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం స్థానిక క్వారీ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించారు.ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు, జిల్లా అధ్యక్షుడు బొమ్ముల దత్తు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆడబాల రామకృష్ణ, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కురగంటి సతీష్, ఓబీసీ మోర్చా,. బీజేపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని రాహుల్ గాంధీ కి వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు మాట్లాడుతూ రాహుల్ గాంధీ వాషింగ్టన్ జార్జిటౌన్ విశ్వవిద్యాలయం లోని విద్యార్థులతో మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లోనూ భారత్ లో రిజర్వేషన్లు రద్దు చేస్తామని చెప్పడం ,కాంగ్రెస్ పార్టీకి పూర్తి మెజారిటీ వస్తే రిజర్వేషన్లు తీసేస్తామని మాట్లాడం కాంగ్రెస్ నిజ స్వరూపం బయటపడిందని ,అంతే కాకుండా భారత ప్రతిష్ట దిగజార్చే లా విదేశాలకు వెళ్లిన ప్రతి సారీ రాహుల్ గాంధీ మాట్లాడుదుతున్నదని ,దేశం పై కక్ష పూరితంగా మాట్లాడటం, దేశ విచ్ఛిన్న కర వాక్యాలు చేయడం ద్వారా దేశం పై చేస్తున్న కుట్రలు అర్థమవుతున్నాయని ,రిజర్వేషన్లు కు సంభవించి కాంగ్రెస్ తన నిజ స్వరూపాన్ని బయట పెట్టడం ఇది మొదటి సారి ఏమీ కాదని ఇంతకు ముందు కూడా దశాబ్దాల పాటు నెహ్రూ గాంధీ కుటుంబాలు వ్యతిరేకిస్తూనే ఉన్నాయని, 1990 లో రాజీవ్ గాంధీ మండల కమీషన్ నివేదిక ను రద్దు చేసి, లోక్ సభ లో ఓబీసీ వర్గానికి రిజర్వేషన్లు ఇవ్వడాన్ని వ్యతిరేకించారని, అంతేకాకుండా రిజర్వేషన్లు కోరుతున్నవారిని తెలివితక్కువ వారుగా అవమానించారని ,గాంధీ కుటుంబం అనాది గా ఎస్సీ, ఎస్టీ, బీసీ ,మైనారిటీ రిజర్వేషన్లు ను వ్యతిరేకిస్తున్న సందర్భంలో ఇప్పుడు రాహుల్ గాంధీ అదే తరహా లో రిజర్వేషన్లు కు వ్యతిరేకంగా మాట్లాడటం గమనిస్తున్న దేశ ప్రజలే రాహుల్ గాంధీకి, కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో యెనుముల రంగారావు, బేతిరెడ్డి ఆదిత్య, కంది కొండ రమేష్ ,యనాపు ఏసు ,మన్నెం శ్రీనివాస్ ,మట్టా నాగబాబు, కొంతం కృష్ణ ,వీరా వీరంజనేయులు, మరుకుర్తి నరేష్ కుమార్ యాదవ్, దొడ్డిపట్ల నారాయణ, రత్నారెడ్డి , అడపా వర ప్రసాద్,చింతపల్లి సతీష్ , కొల్లా శ్రీనివాస్, ఆకుల నర్సావేణి , మీనాక్షి, పెనకటి రాంబాబు, పచారి నరసింహమూర్తి ,అల్లక సత్యనారాయణ, దేవ రమణ కుమారి,రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత గురువుదే: బత్తుల

- జిల్లా, మండలస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సత్కారం.

కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్: విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే గురుతర బాధ్యత ఉపాధ్యాయులదేనని జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి అన్నారు. శుక్రవారం కోరుకొండ మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో ఇటీవల గురుపూజోత్సవ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన జిల్లా, మండల స్థాయి ఉపాధ్యాయులను ఎంపీపీ వుల్లి సూర్య కుమారి బుజ్జిబాబు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వెంకటలక్ష్మి మాట్లాడుతూ తల్లి దండ్రులు జన్మనిస్తే, ఉపాధ్యాయుడు సంఘంలో ఏ విధంగా నడుచుకోవాలో తెలియజేస్తూ మన సంస్కృతి సాంప్రదాయాలతో పాటు విద్యాబుద్ధులు నేర్పించి ఉన్నత శిఖరాలు అధిరోహించే విధంగా తయారు చేస్తారన్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఐదుగురు, మండల ఉత్తమ ఉపాధ్యా యు లుగా ఐదుగురు ఎంపికైనట్లు వారిని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన పురస్కరించుకొని ఘనంగా సత్కరించుకోవడం మన సంప్రదాయంగా వస్తుందన్నారు. ఉపా ధ్యాయులు మంచి క్రమశిక్షణ అలవర్చుకొని పలువురుకు మార్గదర్శకం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి పిఎస్ నరేష్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి కుశలోవ దొర, యుటిఎఫ్,పిఆర్టియు ఉపాధ్యాయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రావులపాలెం బస్టాండ్ లో ఆర్ఓ వాటర్ ప్లాంట్ ను

ప్రారంభించిన ఆకుల, బండారు

రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్: ఈ రోజుస్థానిక రావులపాలెం గ్రామంలో ఆర్ టి సి బస్టాండ్ లో సి .ఆర్. సి. క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్. ఒ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన రాష్ట్ర తెలుగురైతు ప్రధాన కార్యదర్శి శ్రీ ఆకుల రామకృష్ణ జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్,

ఈ కార్యక్రమం లో ఆర్ టీ సి డిపో మేనేజర్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్ అచ్యు తాంబ, నందం సత్యనారాయణ, పడాల బులి కొండారెడ్డి, ఆకుల భీమేశ్వరరావు,వెలగల శ్రీనివాస్ రెడ్డి, మైగాపుల గురవయ్య నాయుడు, మద్దింశెట్టి శ్రీనివాస్, పాలూరి సత్యనందం, పసు పులేటి రాధకృష్ణ, అంబటి గోపి, అంబటి కిషోర్, వేత్స సత్య నారాయణ, ఉమ్మడి కూటమి పార్టీ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

ఓడలరేవు బీచ్ లో స్వేచ్ఛా సాగర్ సురక్ష సాగర్ కార్యక్రమం

అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ : అంతర్జాతీయ తీర పరిశుభ్రత దినోత్సవం ను ఓడలరేవు గ్రామ పంచాయతీ సర్పంచ్ మల్లాడి మంగయ్యమ్మ ఉమామహేశ్వర రావు అధ్యక్షతన ఘనంగా ఓడల రేవు బీచ్ లొ నిర్వహించారు. మత్స్య కార సంక్షేమ సమితి మరియు ఇన్ కాయిస్ సంస్థ, సంయుక్తం గా స్వేచ్ఛ సాగర్, సురక్ష సాగర్ కార్యక్రమం లొ భాగంగా శంకల్పించడం జరిగింది. రాష్ట్రం లొ ఉన్న ఇతర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు మరియు స్వచ్ఛంద సంస్థలతో కలిసి మన తీర ప్రాంత బీచ్ లను రక్షించుకోవడం కోసం స్వేచ్ఛ సాగర్ సురక్షతా సాగర్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని మత్స్య శాఖ స్టేట్ కార్యదర్శి మాసకపల్లి త్రిమూర్తులు అన్నారు. బీచ్ లొ ఉన్న చెత్త ప్లాస్టిక్ పర్యావరణ హానికరం అయినా ఇతర వ్యర్థలను వేరు చేసే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. భూ మండలం చుట్టు మనకోసం వనరుల్లో సముద్రం ఒకటి కాలుష్యం నుంచి కొట్లాది జల జీవ రాసులను కాపాడుకునేందుకు దాన్ని శుభ్రం గా ఉంచుకోవడం కోసం మనం అందరం కృషి చేయాలి అని అన్నారు . ఈ కార్యక్రమాని విద్యార్థులు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లొ మత్స్యశాఖ అభివృద్ధి అధికారి అశ్విని,ఐ ఎన్ సి ఓ ఐ ఎస్ అధికారి అన్నపూర్ణయ్య, ఓడలరేవు మత్స్య కారుల సంఘ బీచ్ ఇంచార్జ్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ రేకడి సత్యనారాయణ వర్మ,మెరైన్ ఇన్స్పెక్టర్ ఎమ్ వి వి ఎస్ ఎన్ మూర్తి,మల్లాడి ఉమామహేశ్వరరావు, కొల్లు త్రిమూర్తులు, తాడి ధర్మరావు, తారాడి నాగేశ్వరరావు, పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No 3-168, Pedda Brahmangaruveedi, Rajavaram, Rajavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin 533346. Ph 09246033999, 9238823333, 8099966647, Printed at Kumar Publications, H.No 9-125, Indiramma Colony, Rajavaram, Rajavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin 533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com